


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 101 | గురువారం 4 - 12 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00


GUNTUR VOL-03 ISSUE - 101 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 4 THURSDAY DECEMBER 2025 PAGES : 8 Rs :2-00

## అమరావతిపై ఢిల్లీలో మారుతున్న పరిణామాలు..! పార్లమెంట్ కు కీలక బిల్లు?




అమరావతి: ఏపీ విభజన తర్వాత 2015లో కొత్త రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ అప్పటి చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు మొదలయ్యాయి. నాలుగేళ్ల పాటు రాజధాని నిర్మాణం కొనసాగింది. ఆ తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం మారింది. వైసీపీ ప్రభుత్వం రావడంతో ఆరునెలల్లోనే అమరావతి స్థానంలో రాష్ట్రానికి మూడు రాజధానులు తీసుకురావాలని నిర్ణయించారు. దీని కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా కోర్టుల్లో కేసులతో వాస్తవరూపం దాల్చలేదు. ఈ నేపథ్యంలో గతేడాది రాష్ట్రంలో మరోసారి కూటమి సర్కార్ ఏర్పడింది. అదే సమయంలో గత వైసీపీ ప్రభుత్వం రాజధాని మార్పుకు చేసిన ప్రయత్నం వెనుక అమరావతిని రాజధానిగా నిర్ధారిస్తూ గతంలో చంద్రబాబు ప్రభుత్వం గెజిట్ ఇవ్వకపోవడమే కారణమని తేలింది. దీంతో ఈసారి ఎలాగైనా అమరావతి రాజధానికి గెజిట్ ఇవ్వాల్సిందేనని అక్కడి రైతులు పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి సర్కార్ కేంద్రంపై ఈ మేరకు ఒత్తిడి పెంచుతోంది. అమరావతిని ఏపీకి ఏకైక రాజధానిగా నిర్ధారిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వాలంటే ముందుగా ఏపీ పునర్ విభజన చట్టాన్ని సవరించాలి. ఈ చట్టంలో అమరావతే రాజధాని అనే మాట ఎక్కడా లేదు. దీంతో ఇప్పుడు ఆ చట్టాన్ని సవరించేందుకు కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచుతోంది. దీంతో పునర్ విభజన చట్టంలో మార్పులకు కేంద్ర న్యాయశాఖ ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగిసేలోపు ఈ బిల్లును లోక్ సభ, రాజ్యసభల్లో పెట్టి ఆమోదించాల్సి ఉంది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని అధికారికంగా ప్రకటించడానికి కేంద్రం సవరణ బిల్లును తయారు చేస్తోంది. భవిష్యత్తులో రాజధానిని మార్చడానికి జరిగే ప్రయత్నాలను నిరోధించడం ద్వారా అమరావతికి చట్టపరమైన భద్రతను అందించడం ఈ బిల్లు లక్ష్యం. కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఆమోదం పొందిన తర్వాత ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టానికి సవరణను వేగవంతం చేయాలని ప్రధాని మోడీ భావిస్తున్నారు. దీంతో త్వరలోనే దీనిపై ఓ ప్రకటన రానుంది.

## విద్యుత్ ఛార్జీల పై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన...!



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేసారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ అమలు సాధ్యం కాదన్నారని.. సూపర్ హిట్ చేసి చూపించామని వ్యాఖ్యానించారు. రైతుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని.. రైతుకు పూర్తిగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. నదుల అనుసంధానం చేసి చూపిస్తామని సీఎం స్పష్టం చెప్పారు. అదే సమయంలో విద్యుత్ ఛార్జీల పైన సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ సమస్యల పైన స్పందించారు. రైతాంగానికి ప్రభుత్వం పూర్తిగా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. గోపాలపురం నియోజకవర్గ పరిధిలో నల్లజర్లలో రైతులతో ముఖా ముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమయంలో కీలక ప్రకటన చేసారు. విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదని చంద్రబాబు ప్రకటించారు. నాణ్యమైన విద్యుత్ అందిస్తామని స్పష్టం చేసారు. కాగా, నదుల అనుసంధానం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తరువాత మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలని సూచించారు. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తానని చంద్రబాబు వెల్లడించారు. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తామని చెప్పారు. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నామని.. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తామని చంద్రబాబు స్పష్టం చేసారు.

## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి: జైశంకర్ హెచ్చరిక



న్యూఢిల్లీ : పశ్చిమ దేశాలలోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు. చాలా సందర్భాల్లో వారే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభా ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచడం సరికాదని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఆయా దేశాల్లోని సంక్షోభానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త పోస్టులు, 4 రోజులే గడువు - అర్హత, వేతనం, ఎంపిక ఇలా..!



అమరావతి: ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు పాఠశాల విద్యాశాఖ అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల విధానాన్ని తీసుకొచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 1,146 మంది నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అందులో సబ్జెక్టు టీచర్ల తో పాటుగా ఎస్జీటీలు ఉన్నారు. వారి వేతనాలను ఖరారు చేసింది. ఈ నెల 7వ తేదీ లోగా భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్దేశించింది. ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల చేసింది. ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం పైన నిర్ణయం తీసుకుంది. తాజాగా గైడ్ లైన్స్ ఖరారు చేసింది. సుదీర్ఘకాలం కిందట రెగ్యులర్ టీచర్ల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యా వలంటీర్లు పనిచేసేవారు. తాత్కాలిక ప్రాతిపదికన వారిని తీసుకొని పారితోషికం చెల్లించే విధానం అమల్లో ఉండేది. ఇప్పుడు అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పేరుతో ఆ విధానాన్ని తిరిగి ఇప్పుడు ప్రవేశపెట్టారు. ఇటీవల మెగా డీఎస్సీతో భారీఎత్తున టీచర్లను భర్తీ చేసినప్పటికీ.. ఇంకా ఖాళీలున్న చోట్ల ఇన్‌స్ట్రక్టర్లను నియమించ నున్నారు. వీరి నియామకానికి అనుమతిస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వు లు జారీచేసింది. 1,146 పోస్టుల్లో ఇన్‌స్ట్రక్టర్ల నియామకా నికి అనుమతిచ్చింది. అందులో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 892, ఎస్జీటీ 254 ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్‌కు నెలకు రూ.12,500, ఎస్జీటీకి రూ.10 వేలు పారితోషికంగా చెల్లిస్తారు. కాగా, అయిదు నెలల కాలం వీరు విధుల్లో ఉంటారు. ఇందుకోసం రూ.8.21 కోట్లను సమగ్రశిక్ష నిధులు కేటాయిం చారు. ఈనెల 8 నుంచి విధుల్లోకి వచ్చే ఇన్‌స్ట్రక్టర్లు మే 7వ తేదీ వరకు కొనసాగుతారు. ఆ తర్వాత ఆటోమేటిక్‌గా టెర్మినేట్ అవుతారని పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. అత్యధికంగా హిందీ స్కూల్ అసిస్టెంట్ 300, తెలుగు స్కూల్ అసిస్టెంట్ 130 పోస్టుల్లో ఇన్‌స్ట్రక్టర్లను తీసుకోనున్నారు. మండల స్థాయిలో ఎంఈవో ఖాళీలపై ప్రకటన జారీచేస్తారు .అర్హులైన అభ్యర్థులు ఎంఈవో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలి. ఈ రోజ (బుధవారం) నుంచి ఈ నెల 5 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. ఆ తర్వాత ఆ జాబితాలను ఎంఈవోలు డీఈవో కార్యాలయాలకు పంపుతారు. వారి అకడమిక్, ప్రొఫెషనల్ అర్హత ఆధారంగా మెరిట్ జాబితా తయారు చేస్తారు. అకడమిక్‌కు 75 శాతం, ప్రొఫెషనల్ అర్హతకు 25 శాతం వెయిటేజీ ఇస్తారు. కలెక్టర్ నేతృత్వంలోని కమిటీ తుది ఎంపిక జాబితాను ఖరారు చేస్తుంది. ఈ ప్రక్రియను ఈనెల 7లోగా పూర్తి చేస్తారు. ఆ తర్వాత రోజు నుంచే అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు విధులకు హాజరు కావాలి. ఏదైనా జాతీయ బ్యాంకులో ఖాతా తెరవాలని ఇన్‌స్ట్రక్టర్లకు పాఠశాల విద్యాశాఖ సూచించింది.

### ముఖ్యమంత్రిపై కేసులను సుమోటోగా ఉపసంహరించుకోవడం..

## దేశ చరిత్రలోనే లేదు: చంద్రబాబుపై బొత్స విమర్శలు



అమరావతి:కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబుపై శాసనమండలి విపక్ష నేత, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో వైఎస్ జగన్ 17 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తే, వాటిలో ఐదు ఇప్పటికే పనిచేస్తున్నాయని బొత్స గుర్తుచేశారు. ఇప్పుడు ఆ కాలేజీలను పీపీపీ మోడల్‌లో ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించామని, త్వరలోనే గవర్నర్‌ను కలిసి వాటిని అందజేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి తనపై ఉన్న కేసులను సుమోటోగా ఉపసంహరించుకోవడం దేశ చరిత్రలోనే లేదని బొత్స అన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని కేసుల నుంచి బయటపడటం సరికాదని, నిజాయతీపరుడైతే కోర్టుల ద్వారా నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ విషయంపై గవర్నర్, రాష్ట్రపతికి ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయపోరాటానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు. ఇటీవల వచ్చిన తుపానుతో రైతులు తీవ్రంగా నష్టపోయినా ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందని బొత్స మండిపడ్డారు. తడిసిన ధాన్యాన్ని సైతం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పుడల్లా రైతులకు గిట్టుబాటు ధర లభించదని, ఎరువుల కొరత ఏర్పడుతుందని విమర్శించారు. గత 18 నెలల్లో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, అన్ని రంగాల్లో రాష్ట్రం వెనుకబడి అప్పుల్లో మాత్రం ముందుందని ఆరోపించారు. పవన్ కల్యాణ్ 15 ఏళ్లు కలిసి ఉండాలని కోరుకుంటే సరిపోదని, ప్రజలు కోరుకోవాలని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి 15 నెలలు కూడా అధికారంలో కొనసాగే హక్కు లేదని బొత్స వ్యాఖ్యానించారు. వ్యవసాయాన్ని దండగ అనే చంద్రబాబుతో రైతులకు మేలు జరగదని, ఆయన సూట్‌బూట్ ధనవంతులకే ప్రాధాన్యతనిస్తారని ఆరోపించారు.

## జన సైనికులకు కీలక సూచనలు చేసిన పవన్ కల్యాణ్

- అభివృద్ధిలో జనసేన శ్రేణులు భాగం కావాలన్న పవన్: గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు కమిటీల ఏర్పాటు
- ప్రతి కమిటీలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యత ఉండాలన్న పవన్
- అంతర్గత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఉండాలని సూచన



అమరావతి: జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పార్టీ నిర్మాణంపైనా, భవిష్యత్ కార్యాచరణపైనా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు స్థానిక అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం గ్రామ స్థాయి నుంచి పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పవన్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించాలని, వారు స్థానిక అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని చెప్పారు. ఇదే తరహాలో మండల, అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టుగా పిఠాపురంలో ఇప్పటికే ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, దాని పనితీరును సమీక్షించి రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు. పార్టీ కమిటీల నియామకంలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ స్పష్టం చేశారు. ఐదుగురు సభ్యుల కమిటీలో కనీసం ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు ఉండాలని, 11 మంది సభ్యుల కమిటీలో ముగ్గురికి స్థానం కల్పించాలని నిర్ణయించారు. పార్టీలో అంతర్గత వివాదాల పరిష్కారం కోసం కేంద్ర కార్యాలయం పర్యవేక్షణలో 11 మంది సభ్యులతో 'కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్' విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భర్తీ అయిన నామినేటెడ్ పదవుల వివరాలను సమీక్షించిన పవన్, మిగిలిన పదవుల భర్తీలో కూటమి ధర్మాన్ని పాటిస్తూనే, పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని సూచించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# జిల్లాలో చేపట్టిన పనులను అధికారులు వేగంగా పూర్తి చేయాలి: కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 03 : బాపట్ల జిల్లాలో రూ.3,191 కోట్లతో జరుగుతున్న ప్రాజెక్టుల నిర్మాణం జిల్లాను వేగంగా అభివృద్ధిలోకి తీసుకువెళ్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ న్యూ విసి హాల్లో హైబ్రిడ్ మోడ్ లో ఆయన సమావేశం నిర్వహించారు. పనుల పురోగతిపై సుదీర్ఘంగా సమక్షించారు. బాపట్ల జిల్లాలో చేపట్టిన పనులను అధికారులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల జిల్లా రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉన్నందున ఈ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా పర్యాటకంగానూ నూతన ఒరవడి సంతరించుకోనుందన్నారు. బాపట్లలో 9 ప్రాజెక్టులు నిర్మాణం జరుగుతున్నట్లు వివరించారు. వీటిని త్వరగా పూర్తిచేస్తే అభివృద్ధితోపాటు పర్యాటక రంగంగా బాపట్ల జిల్లా విరాజిల్లుతుందన్నారు. వాటి పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా చూడాలని, సమస్యలు వస్తే తక్షణమే నా దృష్టికి తీసుకురావాలన్నారు. 167-ఎ వాడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు రూ.796.93కోట్లతో నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. వాగులుంటే వాటికి చప్టాలు నిర్మించాలని, రైల్వే ఓవర్ బ్రిడ్జి త్వరగా పూర్తి చేయాలన్నారు. బెంగళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి 544-జి నిర్మాణ పనులు రూ.458.65 కోట్లతో జరుగుతున్నాయన్నారు. బాపట్ల జిల్లాను తాకుతూ రహదారి వెళు ్ఎందన్నారు. నాణ్యతతో పనులు చేయాలని సూచించారు. రూ.1,700.2 కోట్లతో నిర్మిస్తున్న గుంటూరు- నిజాంపట్నం జాతీయ రహదారి పనులు వడివడిగా సాగాలన్నారు. రూ.9.75 కోట్లతో చేపట్టిన రేపల్లె-నిజాంపట్నం రాష్ట్రీయ రహదారి నిర్మాణంలో జాప్యం ఉండరాదన్నారు. అలాగే రూ.8.91 కోట్లతో 4.6 కిలోమీటర్ల మేర నిడుబ్రోలు-చందోలు రాష్ట్రీయ రహదారి విస్తరణ పనులు మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ రూ.88.08 కోట్లతో చేపట్టిన పనులు గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జట్టి నిర్మాణం త్వరగా జరిగితే మత్స్యకారులకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు 108.36 ఎకరాలు కేటాయించగా, ప్రస్తుతం 84.4 ఎకరాలలో నిర్మాణానికి భూమి చదునుతో సిద్ధం చేస్తున్నామన్నారు. స్వదేశీ దర్శన్ పేరుతో రూ.97.52 కోట్లతో పర్యాటక రంగం అభివృద్ధికి పనులు మొదలయ్యాయని కలెక్టర్ చెప్పారు. ఇందులో భాగంగా ఆదర్శనగర్ కాల్వలో హౌస్ బోట్ ప్రాజెక్ట్ ను సూర్యలంక వద్ద ఏర్పాటు చేయాలన్నారు. మరో రెండు ఎకరాల భూమిని పరిశీలించాలని ఆర్డీవో ను ఆదేశించారు. హరిత రిసార్ట్స్ వద్ద రూ.7.50 కోట్ల నిధులతో అధునాతన హంగులతో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. స్విమ్మింగ్ పూల్, 10 కాటేజీల పనులు త్వర త్వరగా ముగించాలన్నారు. చీరాలలోని 50 పడకల ఆసుపత్రికి రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. చీరాల ఏరియా ఆసుపత్రికి మంజూరైన రూ.4 లక్షల నిధులతో ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇలా ప్రారంభమైన పలు ప్రాజెక్టులతో జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందని కలెక్టర్ వివరించారు. ఎంతో ప్రయోజనకరమైన ఈ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని, అభివృద్ధికి సహకరించాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ డిడి గాలి దేవుడు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, ఆర్ అండ్ బి డి అరుణ కుమారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా

## జిల్లాలో ఎక్కువమంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు: కలెక్టర్ వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 03 : సేంద్రీయ పద్ధతి ద్వారా వ్యవసాయం చేసి తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం, జె పంగులూరు మండలంలోని చందలూరు గ్రామం, రామాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్న మీ కోసం వర్క్ షాప్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సాధికారిక సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రజా బాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం వారు ఏర్పాటుచేసిన 9 విధానాల్లో సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై ఆయన ఆరా తీసి, వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గత నెల 24 తేది నుండి 29 వ తేదీ వరకు రైతన్న మీ కోసం వారోత్సవాలు నిర్వహించడమైనదని, ఇప్పుడు రైతన్న మీ కోసం వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని ఆయన అన్నారు. బాపట్ల జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని, జిల్లాలో ఎక్కువమంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని ఆయన అన్నారు. రైతులు వ్యవసాయంలో అధిక మోతాదులో క్రిమి సంహారక మందులను ఉపయోగించి, అధిక మొత్తం వెచ్చించి, దిగుబడి లేక నష్టాలకు గురవుతున్నారని ఆయన అన్నారు. రైతులు వారి భూమిని భూసార నాణ్యతను పరీక్ష చేయించుకుని, భూసార ధ్రువీకరణ పత్రాలను పొందాలని, తద్వారా భూమి నాణ్యత తెలుస్తుందని, ఆ భూమికి కావాల్సిన ఎరువులను అవసరం మేరకు వినియోగించి తక్కువ ఖర్చుతో, అధిక దిగుబడి పొందాలని ఆయన తెలిపారు. రైతు భూమి మట్టిని తీసుకుని ఆఫీస్కేలో గ్రామ వ్యవసాయ సహాయకులకు అందజేసి భూసార ధృవీకరణ పత్రాన్ని పొందాలని,వాటిలో వచ్చే ఫలితాల మేరకు, ఆ భూమిలో ఏ పంట వేయాలి, ఆ భూమి ఏ పంటకు అనువైనదో తెలుసుకొని ఆ దిశగా పంటలను వేయాలని ఆయన రైతులకు తెలిపారు. రైతులు భూమిలో ఒకే పంటను కాక పంట మార్పిడి పద్ధతిని అవలంబించాలని ఆయన తెలిపారు. క్రిమిసంహారక మందుల ద్వారా పండించిన పంటలను తినడం ద్వారా ప్రజలు అనారోగ్యంకు గురవుతున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. రైతులు క్రిమి సంహారక మందులను వినియోగించకుండా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయుటకు ముందుకు రావాలని, అందుకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అవగాహన పెంచేందుకు వివిధ కార్యక్రమాలను రూపొందించారని ఆయన అన్నారు. క్రిమిసంహారక మందులతో పండించిన పంట ద్వారా తయారుచేసిన పదార్థాల కంటే సేంద్రీయ పద్ధతిలో పండించిన పంటలో నాణ్యత, రుచి, మంచి పోషక విలువలు ఉన్నాయని ఆయన అన్నారు. మారుతున్న కాలానుగుణంగా ప్రజల్లో జీవన ప్రమాణాల్లో మార్పు అనుగుణంగా రైతులు వారి వ్యవసాయ పద్ధతులను మార్చుకుంటూ, తక్కువ పెట్టుబడితో, అధిక దిగుబడి పొంది లాభాలు ఆర్జించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసి, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి, అధిక లాభాలు పొందిన చందలూరు గ్రామం వాస్తవ్యులు నరేంద్ర మరియు సంతమాగులూరు మండలం అదవి పాలెం గ్రామంకు చెందిన డివి సుబ్బారావు, జీవవైవిధ్యం, బీజామృతంతో విత్తన శుద్ధి చేసి, రసాయనకు పురుగు మందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం చేసే పద్ధతి గురించి వారు వారి అనుభవాన్ని రైతులతో పంచుకున్నారు. రైతులు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న సమస్యలపై బాపట్ల అగ్రికల్చర్ కళాశాల శాస్త్రవేత్తలచే రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ నివృతి చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో రాను రాను ఖర్చు పెరుగుతుందని, రైతులకు దిగుబడి తగ్గి, ఆదాయం తగ్గిపోతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. శాస్త్రవేత్తలు తెలిపిన సూచనల మేరకు రైతులు ఎరువులను వాడకుండా, అవగాహన లేకుండా, అధిక మోతాదులో ఎరువులను వాడటం వలన, భూమిలో సారం తగ్గి, పంట దిగుబడి రావటం లేదని ఆయన తెలిపారు. శాస్త్రవేత్తలు సూచించిన మేరకు రైతులు ఎరువులను వాడాలని ఆయన తెలిపారు.పంటల్లో వచ్చే తెగుళ్ళ, వ్యాధుల నివారణకు సూచనలు సలహాల కొరకు వ్యవసాయ శాస్త్రవేత్తలు కె. శ్రీనివాసరావు ఫోన్ నెంబర్ 970489648 మరియు డాక్టర్ బిందు మాధవి ఫోన్ నెంబర్ 8985622133 లకు ఫోన్ చేసి రైతులు వారి సమస్యలను నివృత్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతుల కొరకు రైతన్న మీకోసం అనే వినూత్న ఈ కార్యక్రమాన్ని రూపొందించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజును చేసే దిశగా ఈ కార్యక్రమాన్ని 5 విధానాల్లో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించే విధంగా రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు పరిపాలనలో విభిన్న సైలిని చూస్తున్నామని, ముఖ్యమంత్రివర్యులు ఎటువంటి ఆడంబరం లేకుండా, ఒక పొలంలో నులక మంచం పై కూర్చుని రాబోవు సీజన్లో రైతులకు ఏం మేలు చేయాలి, రోజువారి వ్యవసాయంలో వచ్చే సమస్యలపై శాస్త్రవేత్తలు సూచనలు అందజేస్తూ పనిచేస్తున్నారని, ఈ దృక్పథంతో జిల్లాలోని ప్రతి అధికారి పనిచేయాలని, ప్రజాపాలన అంటే ప్రజలు దగ్గర ఉండి పనిచేయాలని, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామాన్ని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి అనే విషయంపై వర్క్ షాప్ లు నిర్వహించుకోవడం చాలా మంచి పరిణామమని ఆయన అన్నారు. జిల్లాలో చాలావరకు వరి పంట పండిస్తున్నారని, బాపట్ల జిల్లాలో డెల్టా భూములు, సాగర్ నీటితో వర్షాధార భూములు ఉన్నాయని, నీటి లభ్యత లేనప్పుడు ఇబ్బంది పడకుండా ఉన్న అవకాశాల మేరకు మనం ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. సేంద్రీయ పద్ధతిలో పంటలను పండించి అభివృద్ధి చెందిన రైతుల యొక్క విజయ గాధలను ప్రతి మండల నుండి సేకరించి ముఖ్యమంత్రికి



అందజేయుటకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. బాపట్ల జిల్లాలో ప్రభుత్వం తరపున కలెక్టర్ బాపట్ల అనే సోషల్ మీడియా ఛానల్ మరియు ఇంస్టాగ్రామ్ లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ చానల్లో సబ్స్క్రైబ్ చేసుకొని ప్రభుత్వం అందించే పథకాలు, వాటి ప్రయోజనాలు తెలుసుకొని ముందుకు వెళ్లాలని, మీ సమస్యలను ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేయాలని, వాటికి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చందలూరు గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలుసుకున్నారు. వాటిని అధిగమించుటకు చర్యలు తీసుకుంటామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు సుదర్శన్ రాజు,మండల ప్రత్యేక అధికారి అనంతరాజు, మండల రెవెన్యూ అధికారి సింగారావు, ఏవో సుబ్బారెడ్డి, ఎంపీడీవో కే స్వరూపా రాణి, మండల ఉద్యానవన శాఖ అధికారి దీప్తి మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఇక్కడ రాజకీయం చెయ్.. రేవంత్ రెడ్డి సహా మేం సిద్ధం: జగ్గారెడ్డి



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణలో రాజకీయాలు చేసుకోవచ్చని, ఆయనను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. అయితే, జాతీయ నాయకుడు రాహుల్ గాంధీని విమర్శిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ కుటుంబం రాజకీయ లబ్ధి పొందిందని ఆరోపించారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి, ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదని ఆయన అన్నారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమని, కేసీఆర్ కుటుంబం ఉద్యమం జరుగుతున్నప్పుడే రాజకీయంగా ఎదిగిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.విలువల్లేని రాజకీయాలు ఏమాత్రం మంచిది కాదని ఆయన హితవు పలికారు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి మరోసారి ఇష్టానుసారంగా మాట్లాడవద్దని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని గుర్తు చేశారు. కేటీఆర్ తెలంగాణలో రాజకీయం చేసుకోవచ్చని, కానీ రాహుల్ గాంధీని విమర్శించవద్దని ఆయన తేల్చి చెప్పారు.

# విద్యార్థులలో చైతన్యం పెంపొందించేందుకు పట్టణ పోలీసుల అవగాహన సదస్సు

## ర్యాగింగ్ నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ భద్రతపై ప్రత్యేక సమీక్షలు



రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 03 : జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ప్రత్యేక ఆదేశాల మేరకు, బాపట్ల పట్టణ ఎస్.హెచ్.ఓ రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు ఇంజనీరింగ్ కళాశాలలో మహా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇరు విద్యాసంస్థలకు చెందిన వందలాది మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యువత భద్రత, సోషల్ రెస్పాన్సిబిలిటీ, చట్టాలపై అవగాహన పెంపొందించడాన్ని లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సి.ఐ రాంబాబు విద్యార్థులకు ఉదాహరణలు, నిజజీవిత ఘటనలను ప్రస్తావిస్తూ ర్యాగింగ్ వ్యతిరేక చట్టం ప్రాముఖ్యతను వివరించారు. ర్యాగింగ్‌ను వినోదంగా తీసుకునే విద్యార్థుల్లో అది జీవితాంతం నేరానికే దారి తీసే ప్రమాదం ఉందని, ర్యాగింగ్‌లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ర్యాగింగ్ బాధితులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడి, విద్యలో అంతరాయం వంటి అంశాలను వివరించి, ర్యాగింగ్‌ను పూర్తిగా నిర్మూలించడానికి విద్యార్థులు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ట్రాఫిక్ అవగాహనపై మాట్లాడుతూ, యువతలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో హెల్మెట్ వినియోగం, స్పీడ్ కంట్రోల్, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. మొబైల్‌ఫోన్ ఉపయోగం, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి నిర్లక్ష్యపు చర్యలు ప్రాణాలకు ప్రమాదం మాత్రమే కాకుండా చట్టపరమైన చర్యలకు దారితీస్తాయని వివరించారు. నార్కోటిక్ డ్రగ్స్ నిషేధం పై విద్యార్థులతో మాట్లాడిన సి.ఐ రాంబాబు డ్రగ్స్ వినియోగం యువత శారీరక-మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని, డ్రగ్స్ విక్రయం, రవాణా, వినియోగం ఏ రూపాల్లోనైనా చట్టబద్ధం కాదని స్పష్టం చేశారు. డ్రగ్స్‌కు బానిసైన వారి జీవితాలు చీకటిలో ముగిసే ఘటనలను ఉదాహరణగా చెబుతూ, ఎలాంటి ఆకర్షణలకు లోనవ్వకుండా జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ క్రైమ్ పై వివరించేటప్పుడు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా స్కామ్‌లు, ఫేక్ లింకులు, ఓ.టి.పి మోసాలు వంటి ప్రమాదాల గురించి విద్యార్థులకు హెచ్చరికలు జారీ చేశారు. వ్యక్తిగత సమాచారం, ఆధార్, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయొద్దని, సోషల్ మీడియా అకౌంట్లను భద్రతా సెట్టింగులతో ఉపయోగించాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన సందర్భంలో వెంటనే పోలీసులను సంప్రదించాలని, 1930 హెల్ప్‌లైన్ అందుబాటులో ఉందని గుర్తు చేశారు. అదనంగా, శక్తి టీం సేవల గురించి కూడా వివరించారు. మహిళల భద్రత, ఎమర్జెన్సీ సపోర్ట్, వేధింపుల నివారణలో శక్తి టీం ఎలా పనిచేస్తుందో వివరించారు. మహిళా విద్యార్థులు ధైర్యంగా ఉండాలని, ఎలాంటి వివక్ష, వేధింపులు ఎదురైన వెంటనే



అధికారులను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉపయోగకరంగా భావించారు. అవగాహన కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహించి, యువతలో చట్టాల పట్ల గౌరవం, బాధ్యతాయుత వైఖరి పెంపొందించడమే తమ లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు,కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే కృపావతి , అసోసియేట్ ప్రొఫెసర్ రవి బాబు,విజయ కుమార్,ఈగల్ టీం,శక్తి టీం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగిపోయిన ఆటో: లోపల ఇద్దరి మృతదేహాలు! హైదరాబాద్‌లో కలకలం




హైదరాబాద్ పాతబస్తీలోని చాంద్రాయణగుట్టలో ఆదివారం తెల్లవారుజామున ఏర్పడిన అనూహ్య పరిణామం స్థానికులను రభసపరిచింది. ఫ్లైఓవర్ కింద నిలిచి కదలకపోయిన ఆటోపై అనుమానం వచ్చిన పాదచారులు దగ్గరికి వెళ్లి చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆటోలో ఇద్దరు యువకులు విగతజీవులై పడి ఉండటంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. రద్దీగా ఉండే చాంద్రాయణగుట్ట రోమన్ హోటల్ ఎదుట ఉండే ఆ ప్రాంతంలో ఇలా మృతదేహాలు కనిపించడంతో ఒక్కసారిగా కలకలం రేగింది.సూచన అందుకున్న పోలీసులు వేగంగా సంఘటనాస్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. ఆటోలో పడి ఉన్న ఇద్దరిని జహంగీర్ (24), ఇర్ఫాన్ (25)గా గుర్తించారు. వీరిలో ఒకరు పహాడీషరీఫ్‌కు, మరొకరు పిసల్‌బండ ప్రాంతానికి చెందినవారని పోలీసుల దర్యాప్తులో తేలింది. మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.స్థల పరిస్థితులు పరిశీలించిన పోలీసులు ఈ కేసును అనుమానాస్పద మరణాలుగా నమోదు చేశారు. అక్కడే లభించిన మూడు సిరంజీలు, ఆటో ఇంజిన్ ఆఫ్‌లో ఉండటం, మరొక వ్యక్తి పారిపోయిన సూచనలు%ఖ్రీశ్రీ% ఇవన్నీ పోలీసులకు కొత్త ప్రశ్నలు రేపాయి. అధిక మోతాదులో డ్రగ్స్ వినియోగం వల్లే ఇద్దరు యువకులు మృతి చెందివుంటారని ప్రాథమిక అనుమానం వ్యక్తమవుతోంది. వీరితో పాటు మరొకరు కూడా ఉన్నట్లు భావిస్తున్న పోలీసులు అతడు మృతదేహాలను ఆటోలో వదిలి అక్కడి నుంచి పరారైనట్టు అనుమానిస్తున్నారు.ఆటో అక్కడికి ఎలా వచ్చింది? మృతదేహాలు ఎక్కడ మృతి చెందాయి? అక్కడేనా? లేక మరెక్కడో తీసుకువచ్చి వదిలారా? అనే అంశాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. పరిసర ప్రాంతంలోని సీసీ కెమెరా ఫుటేజ్‌ను సేకరించి, ఘటన జరిగిన సమయాలను రివ్యూ చేస్తున్నారు. క్లూస్ టీమ్ కూడా అక్కడి నుంచి కీలక ఆధారాలను సేకరించింది.నిత్యం వందలాది వాహనాలు, పాదచారులతో కిటకిటలాడే చాంద్రాయణగుట్ట ఫ్లైఓవర్ కింద ఇలా ఇద్దరు యువకుల మృతదేహాలు కనిపించడం స్థానికులను భయాందోళనలకు గురిచేసింది. డ్రగ్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన నగరంలో మళ్లీ ఆందోళన కలిగిస్తోంది. పూర్తి నిజానిజాలు బయటపడేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలి: జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

రాయల్ జర్నలిజం(బాపట్ల) డిసెంబర్ 03 : రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి జిల్లాలోని పోలీసు అధికారులతో ఆయన జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా పరిధిలోని పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తులు నేరప్రవృత్తి విడనాడి సత్ప్రవర్తనతో సమాజంలో మెలగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. జిల్లాలోని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు ఎంతమంది ఉన్నారు, వారు ఏ నేరాలకు పాల్పడటంతో రౌడీ షీట్లు తెరవబడ్డాయి, వారిలో ఎంతమంది సత్ప్రవర్తనతో ఉన్నారు, ఎంతమంది చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశముంది, వారి జీవన విధానం, ఎక్కడ నివాసముంటున్నారు, సత్ప్రవర్తన కోసం నిర్వహించే కౌన్సెలింగ్‌కు వారు హాజరవుతున్నారా లేదా, హాజరుకాకుంటే కారణం ఏమిటి, ఆ సమయంలో వారు ఎక్కడ ఉన్నారు వంటి విషయాలను గురించి ఎస్పీ ఆరా తీశారు. జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ప్రశాంత వాతావరణం కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసు శాఖ ముఖ్య కర్తవ్యమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా పోలీసు అధికారులు తమ స్టేషన్ల పరిధిలో ఉన్న పాత నేరస్థులు, చెడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. వారు గతంలో ఎటువంటి నేరాలకు పాల్పడ్డారు, ప్రస్తుతం వారి జీవన విధానం ఎలా ఉందో తెలుసుకోవాలని, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలపై దృష్టి సారించాలని తెలిపారు. వారు ఎటువంటి వ్యక్తులను కలుస్తున్నారు, వారికి ఏదైనా చరిత్ర ఉన్నదనే అంశాలను కూడా విశ్లేషించాలన్నారు. ఏదైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడతారు, లేదా పాల్పడే అవకాశం ఉందని ముందస్తు సమాచారం తెలిస్తే వెంటనే వారికి తగిన కౌన్సెలింగ్ నిర్వహించి, వారు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా ముందస్తు చర్యలలో భాగంగా బైండోవర్ చేయాలన్నారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే షోకాజ్ నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత పది సంవత్సరాల క్రితం నుండి ఇప్పటి వరకు జరిగిన నేరాలలో నిందితులుగా ఉన్న వ్యక్తులు మళ్లీ నేర కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉంటే వారిని గుర్తించి, అవసరమైతే వారి పై రౌడీ షీట్ తెరవాలన్నారు. స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు వేరే స్టేషన్ పరిధిలో నివసిస్తే లేదా వేరే జిల్లాలకు వలస వెళ్ళితే, ఆ సమాచారం సంబంధిత ఎస్‌హెచ్‌ఓలకు తెలియజేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. పల్లె నిద్ర, గ్రామ సందర్శన వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలను సులభంగా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. రౌడీ షీటర్లు, పాత నేరస్థులు నేరం చేయాలనే ఆలోచన కూడా రాకుండా ఉండేవిధంగా కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. పాత నేరస్థులు లేదా రౌడీ షీటర్లు ఏదైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే సంబంధిత పోలీసు అధికారులే బాధ్యత వహించవలసి వస్తుంది హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడే ప్రధాన ఉద్దేశ్యంతో చెడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లు, పాత నేరస్థులకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. వారు సత్ప్రవర్తనతో మెలగడం సమాజానికి ఉపయోగకరమని తెలిపారు. పోలీసు శాఖ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే పీడీ చట్టాన్ని ప్రయోగించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. నేర ప్రవృత్తిని విడనాడి గౌరవప్రదమైన జీవితం గడపాలనుకునే వారికి పోలీసు శాఖ అండగా ఉంటుందని ఎస్పీ గారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ ఎం.డి. మోయిన్, రేపల్లె డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు, సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, ఎస్.బి డిసిఆర్బి సిఐలు, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.







# దేశంలోనే మొదటి మహిళా ఫుట్‌బాల్ అకాడమీ తెలంగాణలో..



పలు రంగాల్లో రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం కోసం తెలంగాణ ప్రభుత్వం.. భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ప్రపంచం నలుమూలల నుంచి కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడిదారులు ఈ సమ్మిట్‌కు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా పలు సంస్థలు ఎంఓయూలు కుదుర్చుకుంటాయని భావిస్తున్నారు. అలానే ఈ సమ్మిట్ వేదికగా.. క్రీడారంగానికి సంబంధించి కీలక ముందడుగు పడనుంది.దేశంలోనే తొలి మహిళా ఫుట్బాల్ అకాడమీని రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్నారు. హాంకాంగ్ తర్వాత.. ప్రపంచంలో.. రెండో మహిళల ఫుట్బాల్ అకాడమీ ఇదే కావడం విశేషం. దీంతో పాటు దేశంలో రెండో మెన్స్ ఫుట్‌బాల్ అకాడమీని కూడా రాష్ట్రంలోనే ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఫ్యూచర్ సిటీలో జరిగే సదస్సులో దీనికి సంబంధించిన వివరాలను ప్రకటించనున్నారు. వీటితో పాటు భాగ్యనగరంలో అంతర్జాతీయ చెస్ నిర్వహణకు సంబంధించిన ప్రకటన కూడా వెలువడనుంది.రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోనే మొదటి మహిళా ఫుట్‌బాల్ అకాడమీని.. హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతుంది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' సందర్భంగా ఈ అకాడమీ ఏర్పాటుపై తెలంగాణ ఫిఫా – ఏఐఎఫ్ఎఫ్ (ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్) సంయుక్తంగా ప్రకటన చేయనున్నాయి. ఈ సమ్మిట్‌లో భాగంగానే దేశంలో రెండో పురుషుల ఫుట్‌బాల్ అకాడమీని కూడా తెలంగాణలోనే ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించబోతున్నారు. అలాగే హైదరాబాద్‌లో అంతర్జాతీయ చెస్ పోటీల నిర్వహణపై కూడా ప్రకటన వెలువడనుంది.తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 8, 9 తేదీల్లో.. భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు దేశంలోని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను ప్రత్యేకంగా ఆహ్వానించాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు వివిధ రాష్ట్రాల సీఎంలను స్వయంగా కలిసి ఆహ్వానించే బాధ్యతలను అప్పగించారు. ఈక్రమంలో డిసెంబర్ 4న మంత్రులు ఆయా రాష్ట్రాలకు వెళ్లి.. ఆహ్వాన లేఖలు అందిస్తారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులకు.. తెలంగాణ ఎంపీలు ఆహ్వాన లేఖలు అందజేస్తారు.ఈ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే ప్రముఖులు, అతిథులకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక బహుమతులతో కూడిన బాస్కెట్లను అందజేయనుంది. ఈ సమిట్‌కు హాజరయ్యేందుకు హైదరాబాద్ విచ్చేస్తున్న అతిథులకు..ప్రభుత్వం తరపున ప్రత్యేక స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీరు నగరంలో అడుగుపెట్టగానే వారికి ఎప్పటికీ గుర్తుండిపోయేలా స్వాగత సత్కారాలు చేసి ఒక బాస్కెట్‌ను అందిస్తారు.ఈ బాస్కెట్‌లో సమ్మిట్ లోగోతో కూడిన సావనీర్, హైదరాబాద్ అత్తర్, ముత్యాలతో చేసిన ఆభరణాలు, పోచంపల్లి శాలువా, చేర్యాల మాస్క్ (పెయింటింగ్స్) ఉంటాయి. వీటితో పాటు అప్పాలు, సకినాలు, మహువా లడ్డూలు, బాదామ్ కీ జాలి వంటి తెలంగాణ సంప్రదాయ వంటకాలు కూడా ఉంటాయి.

# తెలంగాణ రైజింగ్ 2047 కోసం సీఎం రేవంత్ ఢిల్లీలో సక్సెస్‌ఫుల్ పర్యటన

## ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ, పలువురు కేంద్రమంత్రులకు ఆహ్వాన పత్రం

తెలంగాణ భవిష్యత్తుకు వచ్చే 25 సంవత్సరాల విజన్‌తో రూపొందించిన "తెలంగాణ రైజింగ్ 2047" గ్లోబల్ సమ్మిట్‌ను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సర్వ సన్నద్ధమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన చేపట్టి, వరుసగా జాతీయ నాయకులను కలుస్తున్నారు. ఈ సమ్మిట్‌కు దేశ%-%విదేశాల నుండి ప్రతిష్టాత్మక కంపెనీలను ఆహ్వానిస్తూ తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా ప్రణాళికలు రచిస్తోంది.ఈ ప్రక్రియలో భాగంగా, పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీతో ముఖ్యమంత్రి రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గ్లోబల్ సమ్మిట్‌కు ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వాన పత్రాన్ని ప్రధానికి అందజేశారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతున్నదని, అన్ని రంగాల నిపుణుల మేథోమథనంతో రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను సమ్మిట్‌లో ఆవిష్కరించనున్నట్లు సీఎం వివరించారు.రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పలు కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలని రేవంత్ ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు అనుమతులు, 162.5 కిలోమీటర్ల మెట్రో ప్రాజెక్టును కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా ఆమోదించడం, రీజనల్ రింగ్ రోడ్ ఉత్తర భాగానికి ఫైనాన్షియల్ అప్రూవల్, దక్షిణ భాగానికి అనుమతులు ఇవ్వండని కోరారు.ఇదే విధంగా, రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టు, హైదరాబాద్%-%అమరావతి%-%బందర్ పోర్ట్ 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే, హైదరాబాద్%-%బెంగళూరు హై స్పీడ్ కారిడార్ అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరారు. అలాగే మన్ననూర్%-%శ్రీశైలం వరకు ఫోర్ లేన్ ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదనలను కూడా ప్రధానికి తెలియజేశారు.ప్రధాని మోదీతో పాటు కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్‌లను కూడా ముఖ్యమంత్రి రేవంత్ కలిసి సమ్మిట్‌కు ఆహ్వానించారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా తీసుకుంటున్న సంకల్పాలు, పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి పరిచయం చేసే ప్రధాన వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిలుస్తుందని సీఎం వివరించారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు, అనంతరం రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలకు కూడా సీఎం రేవంత్ ఆహ్వాన పత్రాలు అందజేశారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించేందుకు తెలంగాణ మంత్రి మండలి సభ్యులు సంబంధిత రాష్ట్రాలకు వెళ్లుతున్నారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్%-%2025కు అంతర్జాతీయ కంపెనీలు, పరిశ్రమ ప్రతినిధులు హాజరుకానుండడంతో ఈ ఈవెంట్‌ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.



# అమెరికాలో ఏపీ మహిళ, కుమారుడు హత్య కేసు మలుపు : నిందితుడి ఆచూకీకి ఎఫ్‌బీఐ భారీ రివార్డు






అమెరికాలోని న్యూజెర్సీలో 2017లో సంచలనమయిన ఆంధ్రప్రదేశ్ మహిళ శశికళ నర్రా మరియు ఆమె ఏడేళ్ల కుమారుడు అనీష్ సాయి హత్య కేసు మరోసారి దేశవ్యాప్తంగా ప్రధాన చర్చగా మారింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించిన నజీర్ హమీద్ భారత్‌కు పారిపోయినట్లు ఎఫ్‌బీఐ తాజాగా ప్రకటించింది. అతని ఆచూకీ తెలిపిన వారికి 50,000 డాలర్లు, అంటే సుమారు రూ.41 లక్షలు రివార్డు ఇస్తామని అధికారికంగా వెల్లడించింది. ఈ చర్యతో కేసు మళ్లీ వేడెక్కింది.న్యూజెర్సీ గవర్నర్ ఫిల్ మర్ఫీ, అమెరికాలోని భారత రాయబారి వినయ్ క్వాత్రాకు లేఖ రాస్తూ, నిందితుడిని భారత్ నుంచి అమెరికాకు పంపేందుకు సహకరించాలని కోరడం దౌత్యపరమైన చర్చలకు దారితీసింది. ఇరు దేశాల విచారణ సంస్థలు ఈ కేసుపై సమన్వయం చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.2017 మార్చి 23న నర్రా హనుమంతరావు పని ముగించి ఇంటికి చేరుకోగానే భార్య శశికళ, కుమారుడు అనీష్ సాయి రక్తపు మడుగులో పడి కనిపించడం స్థానికులను, భారతీయులను షాక్‌కు గురి చేసింది. తొలి అనుమానాలు హనుమంతరావుపైనే పడ్డాయి. వివాహేతర సంబంధాల ఆరోపణలు కూడా వినిపించాయి. అయితే డీఎన్ఏ పరీక్షల్లో అతనికి ఈ హత్యలతో సంబంధం లేదని తేలడంతో ఆయనను పోలీసులు విడుదల చేశారు.దర్యాప్తు కొనసాగుతుండగా, హనుమంతరావు సహోద్యోగి నజీర్ హమీద్‌తో అతనికి కొన్ని వ్యక్తిగత, వృత్తిగత వివాదాలు ఉన్నట్టు బయటపడింది. ఈ నేపథ్యంలో హమీద్ వ్యవహారంపై దర్యాప్తు శ్రద్ధ పెట్టిన అధికారులు, హత్య జరిగిన ఆరు నెలలకే అతడు భారత్‌కు పారిపోయినట్టు గుర్తించారు. హమీద్ ల్యాప్‌టాప్ నుండి సేకరించిన డీఎన్ఏ నమూనాలు, ఘటనాస్థలంలో దొరికిన నమూనాలతో సరిపోయాయి. దీంతో నజీర్ హమీద్‌నే అసలు నిందితుడిగా ఎఫ్‌బీఐ గుర్తించింది.ప్రస్తుతం అతడు భారత్‌లోనే ఎక్కడో దాక్కున్నాడని అమెరికా అధికారులు అనుమానిస్తున్నారు. అతడిని పట్టుకోవడం కోసం ఎఫ్‌బీఐ ప్రత్యేక వారెంట్ జారీ చేసింది. అతని అరెస్టుకు దారితీసే విశ్వసనీయ సమాచారం ఇచ్చిన వారికి భారీ రివార్డు ప్రకటించడం కేసుపై మరోసారి దృష్టి ఆకర్షిస్తోంది.బాధితురాలి భర్త హనుమంతరావు కార్యకలాపాలపై కూడా అధికార యంత్రాంగం నిఘా ఉంచింది. హత్యలకు గల నిజమైన కారణం ఇప్పటికీ బయటపడకపోవడం కేసును మరింత మిస్టరీగా మారుస్తోంది. వ్యక్తిగత వైరం, పని ప్రదేశంలోని సమస్యలు లేదా ఇతర అంశాలేంటన్నది ఇంకా స్పష్టత రాలేకపోతోంది. దర్యాప్తు పూర్తయ్యేంత వరకూ ఇరు దేశాలలోనూ ఈ కేసు చర్చనీయాంశంగానే నిలిచే అవకాశం ఉంది.

# శబరిమలకు ప్రత్యేక రైళ్లు, ఈ స్టేషన్లలో ఆగుతాయి

హైదరాబాద్: శబరిమల యాత్రకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం సౌత్ సెంట్రల్ రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. డిసెంబర్ 13 నుండి జనవరి 2 వరకు మూడు ముఖ్య స్టేషన్ల నుండి కొల్లం జంక్షన్‌కు మొత్తం 10 ప్రత్యేక రైళ్లు నడపనుంది. ఈ రైళ్ల టికెట్ బుకింగ్ డిసెంబర్ 3 నుంచే ప్రారంభమైంది.శబరిమల యాత్రకు వెళ్లే భక్తులకు సౌత్ సెంట్రల్ రైల్వే తీపి కబురు చెప్పింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని డిసెంబరు 13 నుంచి జనవరి 2 వరకు జోన్ పరిధిలోని మూడు ముఖ్య స్టేషన్ల నుంచి కేరళలోని కొల్లం జంక్షన్‌కు ప్రత్యేక రైళ్లను నడపనుంది. రానుపోను కలిపి మొత్తం 10 ప్రత్యేక రైలు సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్ల కోసం టికెట్ల బుకింగ్ డిసెంబరు 3 (నేడు) నుంచే మొదలవుతుందని సౌత్ సెంట్రల్ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది.సిర్పూర్ కాగజ్‌నగర్ కొల్లం జంక్షన్ ప్రత్యేక రైలు ( ట్రైన్ నెంబర్ 07117) డిసెంబరు 13న ప్రారంభం కానుంది. ఈ ట్రైన్ విజయవాడ, తిరుపతి మీదుగా కొల్లం చేరుకుంటుంది. బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం, పెద్దపల్లి, జమ్మికుంట, వరంగల్, కేసముద్రం, మహబూబాబాద్, ఖమ్మం వంటి ప్రధాన స్టేషన్లలో హాల్టులు ఏర్పాటు చేశారు. చర్లపల్లి కొల్లం జంక్షన్ ప్రత్యేక రైళ్లు (ట్రైన్ నెంబర్ 07119, 07121) డిసెంబరు 17, డిసెంబరు 20, డిసెంబరు 31 తేదీల్లో ప్రయాణించనున్నాయి. ఈ ట్రైన్లు వికారాబాద్, గుంతకల్, చిత్తూరు, కాట్పాడి రూట్‌లో ప్రయాణిస్తాయి. సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, శంకర్‌పల్లి, వికారాబాద్, తాండూరు స్టేషన్లలో ఆగుతాయి.హజూర్‌సాహిబ్ నాందేడ్ కొల్లం జంక్షన్ ప్రత్యేక రైలు (ట్రైన్ నెంబర్ 07123) డిసెంబరు 24 నుంచి అందుబాటులో ఉండనుంది. ఈ రైలు నిజామాబాద్, కరీంనగర్ మీదుగా విజయవాడ, తిరుపతి, కొట్టాయం వంటి ప్రాంతాల గుండా కొల్లం చేరుకుంటుంది. నిజామాబాద్, ఆర్మూర్, కోరుట్ల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జమ్మికుంట, వరంగల్, ఖమ్మం స్టేషన్లలో ఆగనుంది. కొల్లం జంక్షన్ నుంచి తిరుగు ప్రయాణంలో చర్లపల్లికి వెళ్లే ప్రత్యేక రైలు సర్వీసులు డిసెంబరు 15, డిసెంబరు 19, డిసెంబరు 22, డిసెంబరు 26, జనవరి 2న అందుబాటులో ఉంటాయి.ఈ ప్రత్యేక రైలు సర్వీసులు శబరిమల భక్తులకు రద్దీ లేకుండా, సురక్షితంగా ప్రయాణించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు చెబుతున్నారు. టికెట్లకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి భక్తులు వెంటనే తమ టికెట్లను బుక్ చేసుకోవాలని సూచించారు.


# హైదరాబాద్ చుట్టూ 24 కొత్త బస్, ట్రైన్ టెర్మినళ్లు..




హైదరాబాద్: రాష్ట్ర రవాణా వ్యవస్థను ఆధునీకరించి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని తెలంగాణ విజన్- 2047 ముసాయిదా లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో భాగంగా.. దాదాపు 90 శాతం ప్రజలు 2 గంటల్లో హైదరాబాద్ %ూ==%కి చేరుకునేలా రవాణా నెట్‌వర్క్‌ను విస్తరిస్తారు. ఆర్థిక ప్రాంతాలను బలోపేతం చేస్తూ.. రోడ్లు, రైల్ నెట్‌వర్క్‌ను విస్తరించడంతో పాటు, ఆధునిక రవాణా మార్గాలను ఏర్పాటు చేయనున్నారు.తెలంగాణలో రవాణా వ్యవస్థను ఆధునీకరించి, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన 'తెలంగాణ విజన్-2047' ముసాయిదా ప్రణాళిక రూపుదిద్దుకుంటోంది. ఈ విజన్‌లో భాగంగా.. రాష్ట్రంలోని దాదాపు 90 శాతం మంది ప్రజలు ఎక్కడి నుంచైనా హైదరాబాద్ బాహ్యవలయ రహదారి (%ూ==%)కి కేవలం 2 గంటల్లోనే చేరుకునేలా రవాణా వ్యవస్థను సమూలంగా మార్చనున్నారు. ప్రపంచంతో అనుసంధానమైన హైదరాబాద్ నగరాన్ని.. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలతో త్వరితగతిన అనుసంధానించడమే ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా ఆసుపత్రులకు వెళ్లే రోగులు, కళాశాల విద్యార్థులు, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించే రైతులకు ఈ ప్రణాళిక అత్యంత ఉపయుక్తంగా మారనుంది.విజన్-2047 కింద రాష్ట్రంలోని ఆర్థిక ప్రాంతాలను రవాణా నెట్‌వర్క్‌తో బలోపేతం చేయనున్నారు. ఇందుకోసం రోడ్లు, రైల్ నెట్‌వర్క్‌ను విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ 2,053 చ.కి.మీ. విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్నారు. 9,281 చ.కి.మీ. విస్తీర్ణంలో పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ ఉంటుంది. 1,00,743 చ.కి.మీ. విస్తీర్ణంలో రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ ఏర్పాటు కానుంది. ప్రజా రవాణాను సులభతరం చేయడంతో పాటు, 70 శాతం మంది ప్రయాణికులు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ఉపయోగించేలా 'క్యూర్' ప్రాంతంలో సమగ్ర ప్రణాళికలు రూపొందించారు.ఎంఎంటీఎస్‌తో కలిపి 623 కి.మీ.కు పైగా మెట్రో లేదా లైట్ రైల్ ట్రాన్సిట్ సిస్టమ్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయనున్నారు. వంద శాతం ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులతో కూడిన ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ రూపొందించనున్నారు. 1000 కి.మీ. మేర ప్రత్యేకంగా వాక్‌వేలు, సైక్లింగ్ వేలు నిర్మించనున్నారు. 15కు పైగా కొత్త గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రహదారులతో కూడిన సమీకృత రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. 24 కొత్త బస్, రైల్ టెర్మినళ్లను నిర్మించి ప్రజారవాణాను అందుబాటులోకి తీసుకొస్తారు. రేడియల్ రోడ్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు సమీపంలో లాజిస్టిక్ హబ్‌లను ఏర్పాటు చేయనున్నారు.ప్రయాణికుల సౌలభ్యం కోసం అన్ని రకాల ప్రజారవాణా మెట్రో, బస్సులు, ఎంఎంటీఎస్ వ్యవస్థలకు ఉపయోగపడేలా ఒక కామన్ మొబిలిటీ కార్డ్ లేదా ఖాతా కోసం డిజిటల్ ప్లాట్‌ఫాంను రూపొందిం చనున్నారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా అర్బన్ ఎయిర్ మొబిలిటీ, ఎలక్ట్రిక్ వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ ఎయిర్‌క్రాఫ్ట్, పాడ్‌ట్యాక్సీల వంటి ఆధునాతన రవాణా మార్గాలను కూడా ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు, సుందరీకరిం చేందుకు పలు పట్టణాభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయనున్నారు. వ్యర్థాలతో నిండిన లేదా పనికిరాని ప్రాంతాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేయటంతో పాటుగా.. మురికివాడలను అక్కడికక్కడే ఆధునికీకరించి, నివాసితులకు మెరుగైన వసతులు కల్పించటాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలంగాణను భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా తీర్చిదిద్దేందుకు ఈ విజన్-2047 ఒక సమగ్ర మార్గదర్శకంగా నిలవనుందని సర్కార్ చెబుతోంది.

# హైదరాబాద్‌లో నైట్ బజార్లు, ఫుడ్ కోర్టులు..

## పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా..!




హైదరాబాద్: హైదరాబాద్‌లో రాత్రిపూట ఆర్థిక కార్యకలాపాలు విస్తరించాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధనలో భాగంగా.. నైట్ టైమ్ ఎకానమీని ప్రోత్సహించడానికి పాలన, భద్రత, ప్రజా రవాణా మెరుగుపరచాలని యోచిస్తోంది. పర్యాటక రంగం, స్థానిక ఎంఎస్ఎంఈలకు ఊతమిస్తూ, నగరంలో రాత్రిపూట కూడా ఆర్థిక కార్యకలాపాలు చురుగ్గా సాగేలా ప్రణాళికలు రూపొందిస్తోంది.ప్రపంచ మార్కెట్ పోకడలకు అనుగుణంగా హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో రాత్రి వేళల్లో వాణిజ్య, ఉద్యోగ కార్యకలాపాలు వేగంగా ఊపందుకుంటున్నాయి. దిగ్గజ ఐటీ కంపెనీలు, బహుళజాతి సంస్థల్లో లక్షల మంది ఉద్యోగులు రాత్రింబవళ్లు పనిచేస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారుతున్నారు. విశ్వనగరంగా రూపాంతరం చెందుతున్న క్రమంలో రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిలో హైదరాబాద్ పాత్ర చాలా కీలకం.2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం అభివృద్ధి చెందాలనే లక్ష్యాన్ని చేరుకోవడానికి, రాత్రి వేళల్లో ఆర్థిక కార్యకలాపాలను (నైట్ టైమ్ ఎకానమీ) విస్తరించడం ద్వారా ఆర్థిక వ్యవస్థకు భరోసా కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా, డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే గ్లోబల్ సమిట్‌లో సమర్పించే 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' నివేదికలో రానున్న 20 ఏళ్లలో ఎలాంటి వ్యూహాలు, ప్రణాళికలకు రూపకల్పన చేయాలనే అంశంపై సమగ్ర నివేదికను సిద్ధం చేసింది.

**వ్యూహాలు, ప్రణాళికల రూపకల్పన**

నైట్ టైమ్ ఎకానమీ వేగానికి అవసరమైన వ్యూహాలు రాత్రి వేళల్లో ఆర్థిక కార్యకలాపాలు వేగం పుంజుకునేందుకు పాలన, భద్రత, ప్రజా రవాణా వంటి మౌలిక అంశాలు కీలకం. పౌరులు, పర్యాటకులు, ముఖ్యంగా మహిళా ఉద్యోగుల భద్రత కోసం పింక్ పెట్రోలింగ్, స్మార్ట్ లైటింగ్, కృత్రిమ మేధ (%ూ×%) ఆధారిత నిఘా వ్యవస్థలను ఏర్పాటు చేయాలి.

మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ, భద్రత, సేవలలో సమన్వయం కోసం రియల్ టైం డ్యాష్‌బోర్డులు వంటి సాంకేతికతను అందుబాటులోకి తేవాలి.

రాత్రి వేళల్లో నిరాటంకమైన ప్రయాణ సదుపాయం కోసం మెట్రో, ఆర్టీసీ, హెచ్ఎండీఏ విభాగాల సమన్వయం అవసరం. నాణ్యమైన ప్రైవేటు ఈ-మొబిలిటీ ఆపరేటర్ల సేవలను ఉపయోగించుకోవడం అత్యవసరం.

రాత్రి ఎకానమీని విస్తరించడంలో పర్యాటక రంగానికి కీలక భాగస్వామ్యం కల్పించాలి. దీని ద్వారా స్థానిక ఎంఎస్ఎంఈలకు కూడా భరోసా లభిస్తుంది.

వైద్య, వెల్‌నెస్, ఆధ్యాత్మిక, హెరిటేజ్, ఎకో, థీమ్ పర్యాటక విభాగాల విస్తరణ.

రాష్ట్రమంతా ఏడాది పొడవునా పర్యాటకులను ఆకట్టుకునేలా, విభిన్న అనుభవాలను అందించేలా ప్రణాళికలు ఉండాలి.

భద్రతతో కూడిన కియోస్క్‌లు, బహుభాషా హెల్ప్‌డెస్క్‌లు, స్మార్ట్ లైటింగ్, మహిళా మిత్ర నెట్‌వర్క్‌తో కూడిన రక్షణాత్మక మహిళా పర్యాటక జోన్‌లను అభివృద్ధి చేయాలి.

పర్యాటకానికి సంబంధించిన బుకింగ్‌లు, అనుమతుల కోసం సింగిల్ విండో ప్లాట్‌ఫాంలను అందుబాటులోకి తేవాలి.

నాణ్యమైన పర్యాటక సేవలను అందించేలా స్థానిక కమ్యూనిటీలకు శిక్షణ ఇవ్వాలి.

రాత్రిపూట పర్యాటకాన్ని విస్తరించేందుకు నగరంలోని కీలక ప్రాంతాల్లో నైట్ బజార్లు, ఫుడ్ ఫెస్టివల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, హెరిటేజ్ వాక్‌లు, సంప్రదాయ ఆహార కేంద్రాల నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలి.

ఈ వ్యూహాల ద్వారా హైదరాబాద్‌ను కేవలం పగటిపూట మాత్రమే కాకుండా, రాత్రివేళల్లో కూడా చురుకైన ఆర్థిక కేంద్రంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఏడాదిగా పరారీలోనే 'లేడీ డాన్'.. అజ్ఞాతంలో ఉన్నా ఆగని దందా.. రోజుకు రూ.4 లక్షల సంపాదన




హైదరాబాద్: రాష్ట్రంలో గంజాయి దందా జోరుగా సాగుతోంది. ధూల్‌పేట్‌కు చెందిన 'గంజాయి క్వీన్' నీతూబాయి రోజుకు రూ.4 లక్షల వ్యాపారం చేస్తూ కోట్లు సంపాదించింది. పోలీసుల ఆపరేషన్‌తో ఏడాదిగా ఆమె పరారీలో ఉన్నా.. దందా మాత్రం ఆగడం లేదు. తాజాగా పోలీసులు నానక్‌రామ్‌గూడలోని ఆమె ఇంట్లో తనిఖీలు చేయగా.. నీతూబాయి కొడుకు, ఇతరులు దొరికినా, ఆమె ఆచూకీ ఇంకా తెలియలేదు. ఆమె దొరికితేనే ధూల్‌పేట, ఐటీ కారిడార్ ప్రాంతాల్లో గంజాయి సరఫరా ఆగుతుందని అంటున్నారు.రాష్ట్రంలో గంజాయి అమ్మకం, వినియోగం రోజు రోజుకు పెరుగుతోంది తప్పా.. ఆగడం లేదు. మత్తు పదార్థాల కట్టడికి ప్రభుత్వం ఎన్ని కఠిన చట్టాలు చేసినా.. కొందరు అక్రమార్కులు మాత్రం తమ తీరు మార్చుకోవడం లేదు. పోలీసుల కళ్లు కప్పడానికి సరికొత్త టెక్నిక్కులు వాడుతున్నారు. రాష్ట్రంలో నిత్యం ఏదో చోట గంజాయి పట్టుబడుతూనే ఉంటుంది. ఈక్రమంలో గంజాయి అమ్మకాల్లో తనదైన ముద్ర వేసింది. ధూల్‌పేట ప్రాంతానికి చెంది నీతూ భాయి. గంజాయి క్వీన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఈమె రోజుకు రూ.4 లక్షల వరకు గంజాయి అమ్ముతుంది. ఈ దందా ద్వారా కోట్ల రూపాయలు సంపాదించింది. అయితే పోలీసులు చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్ దెబ్బకు సంవత్సర కాలంగా పరారీలో ఉంది. అయినా సరే ఆమె దందా ఆపడం లేదు.గత సంవత్సరం నుంచి గంజాయి క్వీన్ నీతూబాయి ఆచూకీ అంతుచిక్కడం లేదు. కాలు బయట పెట్టకుండా.. ఇంటి వద్దే ఉంటూ.. గంజాయి అమ్మకాలతో కోట్ల రూపాయి సంపాదించిన నీతూ బాయి ప్రస్తుతం పరారీలో ఉంది. క్రితం సంవత్సరం జులైలో.. పోలీసులు ఆపరేషన్ ధూల్‌పేట ప్రారంభించారు. అప్పుడు పోలీసులకు చిక్కకుండా ఉండటం కోసం పరారయ్యింది. అప్పటి నుంచి ఆమె అజ్ఞాతంలోనే ఉంటుంది. అయితే మరి దందా ఏమన్నా ఆగిందా అంటే లేదు. పరారీలో ఉండి కూడా దర్జాగా దందా నడిపిస్తోంది.తాజాగా సోమవారం నాడు ఆబ్కారీ శాఖ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ బృందం.. నానక్‌రామ్‌గూడలో ఉన్న నీతూబాయి నివాసంలో ఆకస్మిక తనిఖీలు చేసింది. ఆసమయంలో ఆమె ఇంట్లో లేదు. కానీ నీతూబాయి కొడుకు దుర్గా ప్రసాద్, మరో ఇద్దరు ఈ బృందానికి చిక్కారు.వీరి వద్ద నుంచి సుమారు 786 గ్రాముల గంజాయి, 110 బాటిళ్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. నీతూబాయి కోసం.. ప్రత్యేక బృందాలతో ముమ్మరంగా గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. సాధ్యమైనంత త్వరలోనే ఆమెని అరెస్ట్ చేస్తామని అధికారులు వెల్లడించారు. నీతూబాయి చిక్కితేనే.. ఐటీకారిడార్, ధూల్‌పేటలో గంజాయి సరఫరా ఆగుతుందంటున్నారు.నీతూబాయి ఒకప్పుడు అత్యంత సాధారణ.. సామాన్య గృహిణి. ఆమె నానక్‌రాంగూడలోని లోధా బస్తీలో నివాసం ఉండేది. ఆమె స్వస్థలం ధూల్‌పేట్ కాగా.. కొన్నాళ్లకు నానక్‌రాంగూడకు తన మకాం మార్చింది. ప్రారంభంలో నీతూబాయి కుటుంబం మొత్తం గుడుంబా వ్యాపారం చేసేది. అయితే ఆబ్కారీ శాఖ దాన్ని పూర్తిగా నియంత్రించడంతో.. గంజాయి దందా ప్రారంభించింది. ఆమె బంధువులంతా ధూల్‌పేటను సెంటర్‌గా చేసుకుని గంజాయి అమ్మకాలు సాగించగా.. నీతూబాయి మాత్రం నానక్‌రాంగూడలో దందాకు తెరలేపింది. రోజూ రూ.4లక్షల సరకు అమ్ముతుందని అంచనా. 2023లో పట్టుబడినప్పుడు గంజాయి విక్రయాలతోనే రూ.4 కోట్ల స్థిర, చరాస్థుల్ని కొన్నట్లు గుర్తించిన అధికారులు వాటిని జప్తు చేశారు.

# అప్పులు తీర్చడం కోసం తమ్ముడి దారుణం.. అన్న పేరు మీద రూ.4 కోట్లకు బీమా చేయించి.. ఆపై




హైదరాబాద్: కరీంనగర్‌లో దారుణం వెలుగులోకి వచ్చింది. అప్పుల బాధ నుంచి బయటపడటం కోసం సొంత అన్న పేరు మీద బీమా చేయించి.. ఆపై హత్య చేయాలని భావించాడో వ్యక్తి. దీనిలో భాగంగా మానసిక వికలాంగుడైన అన్న పేరు మీద వివిధ బీమా కంపెనీల్లో రూ.4 కోట్లకు పైనే బీమా చేయించాడు. ఆ తర్వాత పథకం ప్రకారం మరో ఇద్దరితో కలిసి అన్నను హత్య చేసి ప్రమాదంగా చిత్రీకరించాడు. కానీ చివరకు బీమా అధికారులకు అనుమానం రావడంతో అసలు నిజం వెలుగులోకి వచ్చింది.సమాజంలో చోటు చేసుకునే కొన్ని దారుణాలు చూస్తే.. మనుషుల్లో ఇంతటి రాక్షసత్వం దాగుందా.. తాము లాభం పొందడం కోసం ఎదుటి వ్యక్తి ప్రాణం తీయడానికి కూడా వెనకాడారా అన్న అనుమానం రాకమానదు. తాజాగా కరీంనగర్‌లో ఈ కోవకు చెందిన దారుణం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఇద్దరు బిడ్డలు పుడితే వారిలో పెద్ద వాడు మానసిక వికలాంగుడు. అటువంటి తోడబుట్టిన అన్నను కంటికి రెప్పలా కాచుకోవాల్సిన సోదరుడు.. మానవత్వం మరిచి రాక్షసుడిగా మారాడు. చేసిన అప్పులు తీర్చుకోవడం కోసం మానసికంగా ఎదగని అన్న పేరు మీద రూ.4 కోట్లకు బీమా చేయించాడు. ఆ తర్వాత అన్నను చంపి.. బీమా డబ్బులతో అప్పులు తీర్చుకుని దర్జగా బతకాలనుకున్నడు. కానీ అతడి ప్లాన్ బెడిసికొట్టడంతో పోలీసులకు చిక్కాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా, రామడుగుకు చెందిన మామిడి నరేశ్(30) అనే వ్యక్తి మూడు సంవత్సరాల క్రితం రెండు టిప్పర్లను కొనుగోలు చేశాడు. వాటిని అద్దెకు ఇస్తూ.. వచ్చిన ఆదాయంతో జీవనం సాగించేవాడు. కొన్నాళ్ల పాటు అతడి వ్యాపారం బాగానే సాగింది. అయితే గతకొన్ని నెలలుగా వ్యాపారం సరిగ్గా నడవక.. ఈఎంఐలు కట్టేందుకు ఇబ్బంది పడ్డాడు. తెలిసిన వారి దగ్గర.. దొరికిన ప్రతి చోటా అప్పులు చేశాడు.వీటికి తోడు.. స్టాక్ మార్కెట్‌లోనూ కొంత పెట్టుబడి పెట్టి నష్టపోయాడు. అలా మొత్తం రూ.1.50 కోట్ల మేర అప్పులయ్యాయి. మరోవైపు తమ డబ్బులు చెల్లించాల్సిందిగా అప్పు ఇచ్చిన వాళ్లు అడగడం మొదలు పెట్టారు. చేతిలో అంత మొత్తం లేదు. ఏం చేయాలా అని ఆలోచిస్తుండగా.. మానసికంగా సరిగా ఎదకగా.. ఇంట్లోనే ఉంటున్న అన్న వెంకటేష్(37) మీద అతడి కన్ను పడింది. అన్న పేరు మీద బీమా చేయించి.. ఆపై అతడిని చంపి అప్పులు తీర్చుకోవాలని భావించాడు.పథకంలో భాగంగా ముందుగా వెంకటేష్ పేరు మీద 4 ప్రైవేటు బీమా కంపెనీలతోపాటు ప్రభుత్వ బీమా సంస్థల నుంచి కూడా వేర్వేరుగా సుమారు రూ.4.14 కోటు బీమా చేయించాడు. ఇదిలా ఉండగా.. నముండ్ల రాకేశ్(28) అనే వ్యక్తి తనకు ఇవ్వాల్సిన రూ.7 లక్షల కోసం నరేశ్‌పై ఒత్తిడి తెచ్చాడు. దాంతో నరేష్ అన్నను చంపి అప్పులు తీర్చుకోవాలనుకుంటున్న తన ప్లాన్ గురించి రాకేశ్‌కు చెప్పాడు. పథకంలో తనకు సహకరిస్తే.. రాకేశ్‌కు ఇవ్వాల్సిన రూ.7 లక్షలకు అదనంగా రూ.13 లక్షలు ఇస్తానని చెప్పి.. ఒప్పించాడు. అలానే అతడి వద్ద ట్రిప్పర్ డ్రైవర్‌గా పని చేసే ప్రదీప్‌కు రూ.2 లక్షలు ఇస్తానని ఒప్పించి.. తమతో కలుపుకున్నాడు.ఒకవేళ తమ ప్లాన్ గురించి బయట పడితే.. అందరు శిక్షను భరించాలని.. నరేష్, రాకేశ్, ప్రదీప్ ముగ్గురూ కనపడే విధంగా ఒప్పందం చేసుకుని.. దాన్ని వీడియో తీసుకున్నారు. తమ ప్లాన్‌లో భాగంగా నవంబర్ 29న రాత్రి సమయంలో డ్రైవర్ ప్రదీప్.. నరేష్‌కు కాల్ చేసి ఊరి దగ్గర ట్రిప్పర్ ఆగిపోయిందని తెలిపాడు. ఇది విన్న నరేష్.. తన అల్లుడు సాయి బైక్‌పై అన్న వెంకటేశ్‌ను టిప్పర్ వద్దకు పంపించాడు. నరేశ్ కూడా వెనకాలే వెళ్లాడు. ఆ తర్వాత టిప్పర్ చక్రం కింద జాకీ పెట్టాలని చెప్పి.. వెంకటేశ్‌ని కింద పడుకోబెట్టి.. ఆపై నరేశ్ టిప్పర్‌ను నడుపుతూ.. ముందుకు కదిలించాడు. దీంతో వెంకటేశ్ టైర్ల కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాదవశాత్తు వెంకటేష్ చనిపోయినట్లు పోలీసులకు తెలిపాడు. వెంకటేష్ చనిపోయాడని తెలుసుకున్న బీమా కంపెనీల ప్రతినిధులు.. నవంబర్ 30న విచారణకు వచ్చారు. అయితే నరేశ్ చెప్పిన విధానంపై వారికి అనుమానం వచ్చింది. దీని గురించి పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. దాంతో పూర్తిస్థాయిలో విచారణ చేయగా హత్య చేసినట్లు తేలడంతో నరేశ్‌తోపాటు రాకేశ్, ప్రదీప్‌లను అరెస్ట్ చేశారు.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు.. మంత్రి లోకేష్ అనుకున్నది సాధించారు.. ఉత్తర్వులు వచ్చేశాయి

అమరావతి :మంత్రి నారా లోకేష్ తన నియోజకవర్గంలో బంగారు ఆభరణాల తయారీ క్లస్టర్ ఏర్పాటు దిశగా కీలక ముందడుగు వేశారు. మంగళగిరిలో ఉమ్మడి సౌకర్యాల కేంద్రం (%జఖీజ%) ఏర్పాటుకు ప్రభుత్వం రూ.75 లక్షలు విడుదల చేసింది. అలాగే, పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలిలో కొబ్బరి పరిశ్రమ అభివృద్ధికి కూడా %జఖీజ% ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, %ఫ్రాం% నిధులు అందిస్తున్నాయి.మంత్రి నారా లోకేష్ అనుకున్నది సాధించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం మంగళగిరిలో బంగారు ఆభరణాల తయారీ క్లస్టర్ దిశగా మరో కీలక ముందడుగు పడింది. గుంటూరు జిల్లా మంగళగిరిలో బంగారు ఆభరణాలు తయారు చేసే పరిశ్రమలకు ఒక ఉమ్మడి సౌకర్యాల కేంద్రం (సీఎఫ్‌సీ) ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద రూ.75 లక్షలను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సీఎఫ్‌సీ ఏర్పాటుకు మొత్తం రూ.9.99 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు.ఈ ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం 80 శాతం వాటాగా రూ.7.99 కోట్లు అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం వాటాగా రూ.1.49 కోట్లు భరిస్తుంది. అలాగే, ఈ సీఎఫ్‌సీని పర్యవేక్షించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రాజెక్టు వాహనం (ఎస్పీవీ) రూ.50 లక్షలు అందిస్తుంది. ఈ సీఎఫ్‌సీ ద్వారా బంగారు ఆభరణాల తయారీదారులు మెరుగైన సౌకర్యాలు పొందనున్నారు. ఇది పరిశ్రమ అభివృద్ధికి దోహదపడుతుంది. మొత్తం మీద మంత్రి లోకేష్ నియోజకవర్గంలో కీలకమైన ఆభరణాల తయారీ క్లస్టర్ సాధించారు. మంత్రి లోకేష్ ఈ క్లస్టర్ ఏర్పాటుపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేశారు.పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలిలో కొబ్బరి పరిశ్రమను ప్రోత్సహించడానికి ఈ కామన్ ఫెసిలిటీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా కొబ్బరి ఉత్పత్తుల ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వంటి సౌకర్యాలు కల్పిస్తారు. ఈ ప్రాజెక్టుకు మొత్తం రూ.29.97 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేయబడింది. ఈ నిధులలో కేంద్ర ప్రభుత్వం రూ.20.98 కోట్లు అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.4.50 కోట్లు కేటాయించింది. అయితే, ఈ %జఖీజ% ఏర్పాటుకు అవసరమైన నిధులలో రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సిన మొత్తంలో రూ.2.25 కోట్లను విడుదల చేయడానికి ప్రభుత్వం పాలనాపరమైన అనుమతులు మంజూరు చేసింది. %జఖీజ% పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన %ఫ్రాం (రాజూవఎఖుశ్రీ౹రాబతీజూశీంవ ఎవష్ట్రఅఎశ్రీవ%) తన వాటా కింద రూ.3.99 కోట్లు అందిస్తుంది. మిగిలిన రూ.50 లక్షలను బ్యాంకు రుణం ద్వారా సమకూర్చుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ %జఖీజ% ఏర్పాటుతో కొబ్బరి పరిశ్రమకు కొత్త ఊపు వస్తుందని భావిస్తున్నారు.

## ఏపీలో కొత్త జాతీయ రహదారి ఆరు వరుసలుగా..




అమరావతి : విజయవాడ, బెంగళూరులను కలిపే 544-జి జాతీయ రహదారి పనులు ప్రకాశం జిల్లాలో వేగంగా జరుగుతున్నాయి. భూసేకరణ పూర్తవడంతో, ఈ హైవే అందుబాటులోకి వస్తే పశ్చిమ ప్రకాశం నుంచి రాయలసీమ, బెంగళూరు, అమరావతి, గుంటూరు, విజయవాడలకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ఈ ప్రాంత అభివృద్ధికి, వలసలు తగ్గడానికి ఇది దోహదపడుతుందని భావిస్తున్నారు. ఈ హైవే పనులు వేగవంతం చేసి వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ, బెంగళూరును కలిపే 544-జి జాతీయ రహదారి పనులను వేగవంతం చేసింది. ప్రకాశం జిల్లాలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో 544-జి జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ రహదారి విజయవాడ, బెంగళూరులను కలుపుతుంది. ప్రకాశం జిల్లాలో నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే మార్గం నిర్మాణం కూడా జరుగుతోంది. ఈ కీలకమైన రోడ్డు మార్గం కూడా అందుబాటులోకి వస్తే, ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతాయి. ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయి.ప్రకాశం జిల్లాలో కొత్తగా నిర్మిస్తున్న 544-జి జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయి. సీఎస్‌పురం సమీపంలోని గ్రామాల్లో 110 కిలోమీటర్ల పొడవున ఈ రహదారిని నిర్మిస్తున్నారు. ఇప్పటికే 50 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేయగా.. ఈ హైవే అందబాటులోకి వస్తే పశ్చిమ ప్రకాశం ప్రాంతం నుంచి రాయలసీమ జిల్లాలతో పాటుగా బెంగళూరు వెళ్లేవారికి ఉపయోగంగా ఉంటుంది. అంతేకాదు అమరావతి, గుంటూరు, విజయవాడకు త్వరగా వెళ్లొచ్చు. ప్రకాశం జిల్లాలో కాలువలపై వంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. ఈ కొత్త జాతీయ రహదారి వల్ల ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ముఖ్యంగా, పశ్చిమ ప్రకాశం ప్రాంతం నుంచి ఇతర రాష్ట్రాలకు, నగరాలకు వలస వెళ్లేవారికి ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఒంగోలు మీదుగా వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా వెళ్లాల్సిన చోటికి చేరుకోవచ్చు. ఆ ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుంది.బెంగళూరు విజయవాడ జాతీయ రహదారి నిర్మాణానికి జిల్లాలో భూసేకరణ దాదాపు పూర్తయింది. మొత్తం 2,295 ఎకరాలలో 42 గ్రామాలకు గాను, రూ.155 కోట్ల పరిహారంలో రూ.127 కోట్లు రైతులకు చెల్లించారు. అటవీ ప్రాంతంలో కొద్దిపాటి అనుమతులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ రహదారి నిర్మాణం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెంది, వలసలు తగ్గుతాయని భావిస్తున్నారు. ఈ విస్తరణలో భాగంగా తాజాగా మరో 47 ఎకరాల భూమిని సేకరించడానికి ప్రకటన ఇచ్చారు. ఈ జాతీయ రహదారి నిర్మాణం పూర్తయితే, ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతాయి. రవాణా సౌకర్యం మెరుగుపడటంతో అభివృద్ధికి కొత్త రహదారి అందుబాటులోకి వస్తుంది. భూసేకరణలో ఎదురైన ఇబ్బందులను అధిగమించి, భూములను సేకరించి అప్పగించామని అధికారులు తెలిపారు.

## ఏపీలో కొత్త పోర్ట్.. త్వరలో ట్రయల్ రన్..



అమరావతి : శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టు పనులు వేగంగా జరుగుతున్నాయి. వాటర్ బ్రేక్ వాల్ నిర్మాణం పూర్తయి, బెర్తుల నిర్మాణం చివరి దశకు చేరుకుంది. అత్యాధునిక డ్రెడ్జర్లను దిగుమతి చేసుకోనున్నారు. పోర్టు నిర్మాణం 60% పూర్తయింది. రోడ్డు, రైల్వే ట్రాక్ పనులు కూడా చురుగ్గా సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టుతో జిల్లా ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుంది. ఈ పనుల్ని వేగంగా పూర్తి చే సి త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో కీలకమైన మూలపేట పోర్ట్ పనులు వేగవంతం అయ్యాయి. పోర్ట్ నిర్మాణంలో కీలకమైన వాటర్ బ్రేక్ తొలి దశ పూర్తయింది. 2,300 మీటర్ల సౌత్ వాటర్ బ్రేక్ వాల్, 580 మీటర్ల నార్త్ వాటర్ బ్రేక్ వాల్ నిర్మాణం పూర్తయింది. ప్రస్తుతం కొండ రాళ్లు, ఇండో పార్ట్స్ అమరిక పనులు జరుగుతున్నాయి. షిప్‌లు నిలిపే బెర్తుల నిర్మాణం కూడా వేగంగా సాగుతోంది. పోర్ట్ నిర్మాణంలో భాగంగా, బెర్త్‌ల వద్ద కాలువలు తవ్వడానికి రోజుకు 30 వేల క్యూబిక్ మీటర్ల మట్టిని మూడు డ్రెడ్జింగ్ యంత్రాలతో తొలగిస్తున్నారు. త్వరలోనే అత్యాధునిక డ్రెడ్జర్లను విదేశాల నుంచి తీసుకురానున్నారు. ఈ డ్రెడ్జర్లు మరింత వేగంగా, సమర్థవంతంగా మట్టిని తొలగించడంలో సహాయపడతాయి. షిప్‌లు నిలిపే బెర్తుల నిర్మాణ పనులు ఊపందుకున్నాయి.. ప్రస్తుతం పైలింగ్ దశ నుంచి బీమ్స్ దశకు వచ్చింది. పిల్లర్లను నాలుగు బెర్తుల్లో 64 మీటర్ల లోతు నుంచి ఏర్పాటు చేశారు. తూర్పు వైపున మూడు జనరల్ బెర్తులు, పశ్చిమాన ఒక కోల్ బెర్త్ నిర్మించనున్నారు. ఇప్పటికే రెండు జనరల్ బెర్తుల పనులు దాదాపు పూర్తయ్యాయి. అంతేకాదు కోల్ బెర్త్ పైలింగ్ పనులు ఇటీవల ప్రారంభమయ్యాయి. ఈ పోర్ట్ నిర్మాణం పూర్తయితే, శ్రీకాకుళం జిల్లాకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుంది.కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో మూలపేట పోర్టు నిర్మాణం వేగంగా జరుగుతోంది. ఇటీవల మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పోర్ట్ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. పోర్టు నిర్మాణంలో 60 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. అనుకున్న సమయానికి పోర్టును అందుబాటులోకి తీసుకొస్తామని చెబుతున్నారు. పోర్టుకు వెళ్లే రోడ్డు నిర్మాణంపై కూడా ఫోకస్ పెట్టారు.. ఈ మేరకు అక్కడ గ్రావెల్ పనులు పూర్తయ్యాయి. నౌపడలో ఒక ఫ్లైఓవర్, క్రీక్ దగ్గరకు దారిని ఏర్పాటు చేయాల్సి ఉంది. మూలపేట పోర్టు నుంచి రైల్వే ట్రాక్ లైన్ కోసం మట్టి చదును చేసే పనులు స్పీడ్ అందుకున్నాయి. కూర్మనాథపురం, యామలపేట, పోతునాయుడుపేట, కోటపాడు గ్రామాల్లో ఈ పనులు జరుగుతున్నాయి. నౌపడలో విద్యుత్ సౌకర్యం కోసం స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. పోర్టుకు సంబంధించిన పరిపాలన భవనాలు, నాలుగు పెద్ద గోదాముల నిర్మాణం ప్రారంభమైంది. త్వరలో ట్రయల్ రన్ నిర్వహించాలని భావిస్తున్నారు.

## ఆ ప్రాంతంలో బంగారం ఉందంటున్న స్థానికులు.. మట్టిలో నుంచి తీసి అమ్మేస్తున్నారు




అనంతపురం : జిల్లా రామగిరిలో బంగారం నిక్షేపాలు న్నాయని, గతంలో గనులున్నా లాభాలు లేక మూతపడ్డాయని తెలుస్తోంది. ఇప్పుడు 70 కుటుంబాలకు స్థానికంగా బంగారం వెతకడమే జీవనాధారమైంది. ప్రత్యేక పరికరాలతో మట్టిని శుద్ధి చేసి, పాదరసం సాయంతో బంగారాన్ని వేరుచేస్తున్నారు. ధర్మవరం వంటి చోట్ల వీరికి మంచి గిరాకీ ఉంది. అసలు గనుల్లో ఎంత బంగారం ఉంది, మళ్ళీ తవ్వకాలు లాభదాయకమా అనే దానిపై ఆసక్తి పెరుగుతోంది. అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి ప్రాంతం బంగారం నిక్షేపాలకు ఎంత ప్రసిద్ధి. అక్కడ కొందరు స్థానికులు బంగారం కోసం గాలిస్తుంటారు. మట్టిని తవ్వి బంగారు తీసిన పల్లె అని చెబుతుంటారు. అయితే గతంలో ఇక్కడ బంగారం గనుల్లో నుంచి తవ్వి తీసే ప్రక్రియ గిట్టుబాటు కాదని ఆగిపోయిందట.. గనుల్ని మూసివేశారట. అయితే ఇప్పుడు ఆ ఊరిలో 70 కుటుంబాలకు బంగారం గాలించడం ఉపాధి మార్గం అయ్యింది. స్థానికులు బంగారం గాలించేందుకు ప్రత్యేక సారువలు, టబ్బులు ఏర్పాటు చేసుకున్నారు. వీరు మట్టిని శుద్ధిచేసి అందులోని నల్లని దానిని వేరు చేస్తారు.. వాటిలో ఉండే బంగారం రంగు వంటి ముక్కలను పాదరసంతో ఒడిసిపడతారు. అందులో నుంచి బంగారాన్ని వెలికి తీస్తున్నారు. ఇలా వీరు సేకరించిన ముక్కలకు ధర్మవరంతో పాటుగా మరికొన్ని చోట్ల మంచి డిమాండ్ ఉందట.. అక్కడ అమ్మేస్తారు. చాలామంది ఇదే ఆర్థిక చేయూతగా మారింది.. అందుకే ఇక్కడ బంగారం కోసం గాలిస్తారు.అనంతపురం జిల్లా రామగిరి గనుల్లో బంగారం నిల్వలు ఉన్నాయని చెబుతారు. రామగిరి మండల కేంద్రంలోని 130 హెక్టార్లలో ఈ బంగారు గనులు విస్తరించి ఉన్నాయి. దాదాపు ఇరవై ఏళ్ల క్రితం వరకు బీజీఎం సంస్థ ఇక్కడ బంగారం తవ్వకాలు నిర్వహించేది. అయితే, అప్పట్లో బంగారం ధర తక్కువగా ఉండటం, ఖనిజాన్ని వెలికితీసి, శుద్ధి చేయడానికి అయ్యే ఖర్చు ఎక్కువగా ఉండటంతో ఈ కార్యకలాపాలను నిలిపివేశారు. ఇటీవల కాలంలో బంగారం ధరలు గణనీయంగా పెరగడంతో, రామగిరి గనుల్లో ఎంత బంగారం నిల్వలున్నాయి? తవ్వకాలు చేపడితే లాభదా యకంగా ఉంటుందా? అనే విషయాలపై గతంలో ఆసక్తి చూపింది. ఈ మేరకు రాష్ట్ర గనులశాఖకు ప్రతిపాదనలు సమర్పించిందట. ఈ గనుల్లో బంగారం నిల్వలు చాలా లోతున, అంటే వందల అడుగుల కింద ఉన్నాయని అంచనా. అక్కడి మట్టిలో టన్నుకు సుమారు 2 నుంచి 3 గ్రాముల బంగారం దొరికే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఈ అంచనాల ఆధారంగానే ఎన్ఎండీసీ తదుపరి అధ్యయనాలు చేపట్టనుంది.

## విమానం అమ్మేసి 'ఫాల్కన్' బాధితులకు డబ్బులు.. స్కాం కేసులో ఈడీ కీలక నిర్ణయం




అమరావతి : ఫాల్కన్ గ్రూప్ పెట్టుబడుల మోసంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. నిందితుడు అమర్‌దీప్ కుమార్ కు చెందిన 'హాకర్ 800' విమానాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వేలం వేయనుంది. డిసెంబర్ 9న బేగంపేట విమానాశ్రయంలో జరిగే ఈ వేలం ద్వారా వచ్చే మొత్తాన్ని బాధితులకు పరిహారంగా చెల్లించనున్నారు. ఫాల్కన్ గ్రూప్ పెట్టుబడుల మోసానికి సంబంధించిన భారీ కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలక అడుగు వేసింది. నిందితుడికి చెందిన సీజ్ చేసిన 'హాకర్ 800' విమానాన్ని వేలం వేయడానికి ఈడీ సన్నాహాలు చేస్తోంది. ఈ విమానం వేలం డిసెంబర్ 9న ఎంఎస్‌టీసీ లిమిటెడ్ ద్వారా బేగంపేట విమానాశ్రయంలో జరగనుంది. వేలం ద్వారా వచ్చే మొత్తాన్ని భారీ పెట్టుబడుల మోసంలో నష్టపోయిన బాధితులకు పరిహారంగా చెల్లించడానికి ఈడీ నిర్ణయం తీసుకుంది.ఫాల్కన్ గ్రూపునకు చెందిన క్యాపిటల్ ప్రొటెక్షన్ అనే సంస్థ ఇన్వాయిస్ డిస్కౌంట్ పథకం పేరుతో ప్రజలను పెద్ద ఎత్తున మోసం చేసింది. ఈ పథకం ద్వారా అమాయక ప్రజల నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసి, నిధులను దుర్వినియోగం చేశారు. బాధితుల ఫిర్యాదుల మేరకు సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం ఈ ఏడాది ఫిబ్రవరిలో ఫాల్కన్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అయిన అమర్‌దీప్ కుమార్‌పై కేసులు నమోదు చేసింది. ప్రాథమిక దర్యాప్తులో ఫాల్కన్ గ్రూపు మొత్తం రూ.792 కోట్ల మేర మోసానికి పాల్పడినట్లు తేలింది.ఈ భారీ మోసం, నిధుల మళ్లింపుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగి, మనీలాండరింగ్ కింద మరో కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టింది. మోసం ద్వారా ప్రజల నుంచి కొల్లగొట్టిన డబ్బుతో అమర్‌దీప్ కుమార్ పెద్దఎత్తున ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించారు. ఈ ఆస్తుల్లో ఒక విమానం కూడా ఉంది. తనపై కేసులు నమోదు కాగానే.. అమర్‌దీప్ కుమార్ తాను కొనుగోలు చేసిన ఆ విమానంలోనే దేశం విడిచి విదేశాలకు పారిపోయాడు, ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడు.అయితే విదేశాలకు పారిపోయిన తర్వాత.. తన విమానాన్ని అద్దెకు ఇచ్చాడు. అది శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రాగా..ఈడీ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. హ్యాంగర్ ఛార్జీలు తగ్గించడానికి దీనిని తర్వాత బేగంపేటకు తరలించారు. విమానం సీజ్ చేసిన తర్వాత ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అడ్జుడికేటింగ్ అథారిటీకి దరఖాస్తు చేయగా ఈ ఏడాది ఆగస్టులో అది విమానం అటాచ్‌మెంట్‌ను ధృవీకరించింది. ఈడీ దరఖాస్తును అడ్జుడికేటింగ్ అథారిటీ నవంబర్ 20న ఆమోదించడంతో.. హైదరాబాద్ జోనల్ ఆఫీస్ వేలాన్ని నిర్వహించడానికి మార్గం సుగమమైంది. విమానం వేలం ద్వారా లభించిన నిధులను మోసపోయిన అమాయక ప్రజలకు అందించేందుకు ఈడీ ప్రయత్నిస్తోంది.

## విశాఖ గూగుల్ డేటా సెంటర్‌తో ఆ గ్రామానికి మహర్దశ.. ఎకరం రూ. 50 లక్షలు, ఇంటికో జాబ్, 20 సెంట్ల భూమి




విశాఖపట్నం: విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ రాకతో తర్లువాడ గ్రామం ఒక్కసారిగా వార్తల్లోకి వచ్చింది. ఇక్కడ గూగుల్ డేటా సెంటర్ ప్రధాన క్యాంపస్ రాబోతోంది. ఈ ప్రాజెక్టు వల్ల భూమి కోల్పోయిన వారికి ఎకరానికి రూ. 50 లక్షల చొప్పును ప్రభుత్వం పరిహారం ఇస్తోంది. డేటా సెంటర్ వల్ల ప్రభావితుమైన కుటుంబానికి 20 సెంట్ల భూమి, ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇస్తోంది. అంతేకాకుండా ఇళ్లు కట్టుకోవడానికి మూడు సెంట్ల స్థలం కూడా ఇస్తోంది. ఈ ప్రాజెక్ట్ తమ ఊరి రూపురేఖలను మార్చేస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్‌కు చకచకా అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే డేటా సెంటర్ ఏర్పాటు కోసం భూముల బదిలీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అందులో భాగంగా విశాఖ జిల్లా అడవివరం, ముడసర్లోవ గ్రామాల్లో 120 ఎకరాలు, ఆనందపురం మండలం తర్లువాడ సమీపంలో గ్రామంలో 308 ఎకరాలు, అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో 160 ఎకరాలను ఏపీఐఐసీ గుర్తించింది. అయితే ఈ మూడు ప్రాంతాల్లో.. తర్లువాడ గ్రామంలో నిర్మించనున్న క్యాంపస్ ప్రధానమైనది. విశాఖపట్నంకు 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామం గురించి ఇంతకుముందు ఎవ్వరికీ తెలియదు. కానీ గూగుల్ డేటా సెంటర్ వల్ల.. ఇప్పుడీ పల్లె పేరు మారుమోగి పోతోంది. ఈ ఊళ్లో కూడా ఎవ్వరిని కదిలించినా గూగుల్ డేటా సెంటర్ గురించే చర్చ. ఇక డేటా సెంటర్ రాకతో ఈ గ్రామ సమీపంలో రియల్ ఎస్టేట్‌కు అమాంతం డిమాండ్ పెరిగింది. గూగుల్ డేటా సెంటర్ రాకతో తమ జీవితాల్లో వెలుగులు వస్తాయని తర్లువాడ గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. విశాఖకు దగ్గర్లో ఉన్నా.. ఇంతవరకు తమ గ్రామం చూడిన అభివృద్ధి.. డేటా సెంటర్ ద్వారా సాకారం అవుతుందని ఆశిస్తున్నారు. కాగా, ఈ ప్రాజెక్టు వల్ల ప్రభావితులైన వారికి పరిహారం అందిస్తోంది ప్రభుత్వం. మొదట్లో ఎకరానికి రూ. 17 లక్షల చొప్పు ప్రభుత్వం ధర నిర్ణయించింది. అయితే రైతుల నుంచి విజ్ఞప్తులు రావడంతో.. రూ. 20 లక్షలకు పెంచింది. కానీ దీనికి రెండున్నర రెట్లు అంటే.. ఎకరానికి రూ. 50 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నారు. మరోవైపు, ప్రాజెక్టు వల్ల ప్రభావితమైన కుటుంబానికి 20 సెంట్ల భూమి కూడా ప్రభుత్వం ఇవ్వనుంది. అంతేకాకుండా కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం, ప్రతిపాదిత షాపింగ్ కాంప్లెక్స్‌లో షాపు, ఇళ్లు కట్టు కోవడానికి మూడు సెంట్ల భూమి ఇవ్వనుంది.గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టు వల్ల కొన్ని ఆందోళనలు నెలకొన్నాయి. తరతరాలుగా ఆ భూమిపైనే ఆధారపడి జీవిస్తున్నామని.. తమ జీవనోపాధి దానిపైనే ఉందని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎంత పరిహారం ఇచ్చినా.. భూమితో తమకున్న అనుబంధాన్ని భర్తీ చేయలేరని వాపోతున్నారు. అంతేకాకుండా డేటా సెంటర్ రాకతో తమకు నీళ్ల కొరత వస్తుందా, సౌండ్ వల్ల ఏమైనా ఇబ్బందులు తలెత్తుతాయా అనే ఆందోళనలు కూడా గ్రామస్థుల్లో నెలకొన్నాయి. అయినా ఈ డేటా సెంటర్ వల్ల వచ్చే ఉద్యోగాలు, అభివృద్ధితో తమ జీవితాల్లో మార్పు వస్తుందనే ఆశాభావంతో ఉన్నారు గ్రామస్థులు.ఇదిలా ఉండగా, డేటా సెంటర్ ప్రకటనతో తర్లువాడ ప్రాంతంలో రియల్ ఎస్టేట్‌కు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఆనందపురం-అనకాపల్లి హైవే పక్కన భూమి ధర ఇంతకుముందు ఎకరానికి రూ. 2-3 కోట్లు ఉండేది. ఇప్పుడు రూ. 4 కోట్లకు పైనే పలుకుతోంది. అడవి సమీప ప్రాంతంలో ఉన్న భూమి ఎకరానికి రూ. 1-1.5 కోట్లు పలికేది. ఇప్పుడు రూ. 2 కోట్లకు తగ్గడం లేదు. ఆనందపురం జంక్షన్ నుంచి నీల కుండిల జంక్షన్ వరకు భూముల రేట్లు 30 శాతం పెరిగాయి. ప్రాజెక్టు సైట్ నుంచి రెండు కిలోమీటర్లు ప్రాంతంలో భూముల రేట్లు 50 శాతం పెరిగాయని.. ఇక దూరంగా ఉన్న పద్మనాభం వంటి మండలాల్లో కూడా 20-30 శాతం పెరిగాయని స్థానికులు చెబుతున్నారు.

# A Soldier's Plea for Real-Time Patriotism, Not Posthumous Applause

Jai Hind! Today, I write to you not as a critic, nor as a cynic — not even as a disappointed fan — but as someone who has lived to be a so-called hero in real life and in real life as well. One in olive green, where orders are followed without question and sacrifice is routine. The other is under studio lights, where scripts replace strategy and stories stir the soul. My journey, from battlefields to film sets, has shaped me into a storyteller, a voice that speaks today not just from experience, but also for a purpose & cause — as an international TEDx speaker.I am Major (Dr) Mohommed Ali Shah (Veteran). I have commanded troops as a Major in the Indian Army, and I have performed on screen in National award-winning films like 'Haider', 'Bajrangi Bhaijaan', 'The Tashkent Files', 'Agent Vinod', 'Yaara', 'Avrodh' aagdesh, Vodka Diaries, Majaz — Ae Ghame dil kya karun and many more. My heart has always stood at this strange, beautiful intersection — between the real and the reel, between uniformed action and cinematic expression. It is from that very space that I write to you today — with both understanding and anguish.Operation Sindoor was not just a military triumph — it was a moment steeped in symbolism. Even the name was chosen with cinematic flair and reverence. Sindoor — evoking images of sacrifice, soil, blood, and valour. It could easily be the title of a powerful film. And yet, what followed has been disheartening silence from those who have long worn the uniform on-screen and draped the tricolour in their reels.The film fraternity, the cricketing heroes, the influencers — those whose voices echo far and wide — have not spoken a word as yet and it is very disheartening, to say the least.We've seen the outpouring of support when a film trailer is launched, or when a cricketer scores a century. We've seen hashtags trend for birthdays and box office milestones. So why does a real victory — Operation Sindoor — go unnoticed by you so-called stars & celebrities?And yes — there have been a couple of murmurs. A stray comment here, a passing tweet there. A few individuals, almost cautiously, have begun to say something — but where is the thunderous, united voice? Where is that collective heartbeat of the industry that roars when a film releases or when an award is won? What we're hearing right now feels like whispers in a storm — barely audible, quickly forgotten. We're not asking for slogans.We're not asking for parades. Just presence. Just one powerful, unmissable voice that tells every soldier returning home: You are seen. You are celebrated. You are our country's real heroes.And here's what hurts a little more: Right now, when the wounds are fresh when our jawans are still returning from the line of fire, there is silence. But give it a few months, and someone somewhere in the industry will write a gripping script. A stellar cast will be signed. The promotional drums will beat, and the box office will roar. It'll be called Sindoor: The Untold Story or something equally poetic. And suddenly, everyone will remember.But that's not fair, is it? To ignore the sentiment now, and cash in on it later. Patriotism isn't a plot device — it's a pulse. And it deserves presence in real-time, not just posthumous applause. I say this not with bitterness, but with a quiet ache. Because I know how closely our worlds are tied. The soldier and the storyteller. The player and the patriot. The screen and the sky. Not long ago, I wrote an open letter addressed to terrorists — challenging them with nothing but words, courage, and conviction. That letter went viral. Why? Because I spoke of Hindu-Muslim unity. Because I spoke not from a political platform, but from the heart of a soldier who loves his country — whole and undivided. I'm trying, in my small way, to bring sanity where there is noise, and hope where there is fear.But I am just a Major — not a General. I am a passionate artist — not a celebrated star. My voice is small, and yet I try to make it count. I do not have millions hanging on to my every word — but you do. And that's exactly why your silence resounds so deeply. I have had the honour of safeguarding our National frontiers in the difficult terrains of J&K & the North East part of India.I along with my brave colleagues have risked our lives on several occasions so that you all are safe & peaceful. We have lived at the border in bunkers barely a few meters away from the Pakistani post, where grenades were thrown at us with a frequency one never forgets. In those bunkers, we didn't sleep — we waited. For the next grenade. For the next breath. For dawn. We learnt to embrace uncertainty, to celebrate survival, and to carry on without applause and yes we did give a befitting reply to the enemy.I have witnessed life and death not through the lens of a camera, but through the fog of war. I have invaded terrorist hideouts not only on screen — but in actual counter-insurgency operations. That is not fiction. That is my memory.And yet, I've also stood on a film set, correcting an actor's insignia out of reflex — not because I was acting, but because I had worn the original with pride and responsibility. That's how blurred the lines are for someone like me. And that's why I feel this silence so deeply.To our respected cons like Amitabh Bachchan, Shah Rukh Khan, Akshay Kumar, M.S. Dhoni, Virat Kohli, Ranveer Singh, and Deepika Padukone — you have inspired millions with your talent, skill and charm. You've united this country in stadiums and cinemas alike. Your voice, even in a whisper, has the power to move a nation. If Pakistani actors could find the courage to post messages praising their army, despite the consequences they may face, then what is stopping us — citizens of a free and proud nation — from standing by our own?So all I ask from you with an open heart: will you speak up when real-life heroes return from real — life missions after putting their lives in danger for you? This is not a boycott call. This is not outrage. This is an invitation — to remember that your influence reaches hearts the way even battle cries sometimes cannot. A post. A word. A gesture of respect — can go a long way in reminding the soldier that his courage is not invisible, not unacknowledged. You do not have to raise slogans. You just have to raise awareness.

# Bengaluru deluges spark urgent call for urban resilience

